ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 29.0
కనిష్ఠం : 18.0



• **సందర్శకులతో కిటకిటలాడిన బీచ్‌లు**

మొగల్తూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కేపీపాలెం, పేరుపాలెం బీచ్‌లు పర్యాటకులతో కళకళలాడాయి. ఆఖరి ఆదివారం కావడంతో సందర్శకుల పెద్దసంఖ్యలో విచ్చేశారు. సముద్ర స్నానం చేసి సేద తీరారు. డీఎస్పీ డాక్టర్ శ్రీవేద ఆధ్వర్యంలో ఒక సీఐ, నలుగురు ఎస్‌ఐలు, 80 మంది పోలీస్ సిబ్బంది బందోబస్త్‌లో పాల్గొన్నారు. తీరం వెంబడి తోటల్లో మద్యం సేవించకుండా అడ్డుకున్నారు.పేకాట ఆడుతున్న కొందరిని అదుపులోకి తీసుకున్నారు.

• **బోనాలు మోసిన హీరోయిన్ చాందిని చౌదరి**

'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రం హీరో విక్రాంత్, హీరోయిన్ చాందిని చౌదరి ఏలూరు పడమర వీధి గంగానమ్మ జాతరలో సందడి చేశారు. మేడలో కొలువై ఉన్న, పోతురాజు బాబు, వార్లను గంగా నమ్మ, మహాలక్ష్మీ అమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ఆరాధించారు. చాందిని చౌదరి బోనాలు మోసి, కోలాటం ఆడి ఉత్సాహ పరిచారు. ఏలూరు వచ్చి గంగానమ్మను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టు వారిద్దరూ తెలిపారు. - ఏలూరు రూరల్



• **బాబా పల్లకీ పాదయాత్ర**

కార్తీక మాసం సందర్భంగా కొండంగిలో ఉన్న షిర్డి సాయిబాబాను పల్లకీలో భక్తులు పాదయాత్రగా ఊరేగిస్తూ భాస్కరావుపేట పోలేరమ్మ ఆలయానికి తీసుకెళ్లారు. హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- కలిదిండి



నేడు పీజీఆర్‌ఎస్‌లో వినతులు స్వీకరణ

ఏలూరు,నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రజా పరిష్కారవేదిక (పీజీఆర్‌ఎస్) ద్వారా సోమవారం కలెక్టరేట్‌లో, మండల, డివిజన్, మున్సిపల్ కార్యాలయాల్లోనూ వినతుల స్వీకరణ నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి కలెక్టరేట్‌లో వినతుల స్వీకరణ ఉంటుందని, ఆన్‌లైన్‌లోను ప్రజలు తమ పిర్యాదులను పంపవచ్చన్నారు.



మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రధాన అనుచరుడు నాగేంద్ర వరప్రసాద్ అరెస్ట్

హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్య

■ లోపలి పేజీలో..

టీడీపీలో సంస్థాగత జోష్

టీడీపీ క్యాడర్‌లో సంస్థాగత జోష్ పెంచే దిశగా అధిష్ఠానం అడుగులు వేస్తోంది. వాస్తవంగా మేలో జరిగిన మహానాడుకు ముందే బూత్,గ్రామ, మండల, క్లస్టర్ కమిటీల ప్రకటన జరగాల్సి ఉండగా జాప్యం జరిగింది. ఈసారి మండల కమిటీల ఏర్పాటుపై అధిష్ఠానం ఐవీఆర్‌ఎస్ సర్వే ద్వారా ఎంపికలను చేపట్టింది. ఈ తంతును ఇటీవలే పూర్తి చేశారు. ఈ మేరకు చాలా చోట్ల కమిటీల ప్రమాణ స్వీకారాలు ఘనంగా జరిగాయి.

» గ్రామ, బూత్, క్లస్టర్ కమిటీల ప్రమాణ స్వీకారాలు

» జిల్లా అధ్యక్ష పదవిపై క్లారిటీ ఇచ్చేదెన్నడో ?

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

ఇంటింటి టీడీపీ కార్యక్రమం పేరిట కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, పథకాలను జూలైలో అందరూ కలిసి ప్రజలకు వివరించి సక్సెస్ అయ్యారు. మధ్యలో పార్టీ వ్యవహారాల్లోను, నామినేటేడ్ పోస్టుల భర్తీలో కొంతజాప్యం జరగడంతో పార్టీ క్యాడర్ కొంత నిస్తేజమైంది. తాజాగా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాలను ఈనెల 12,13,14 తేదీల్లో జరపాలని అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి పార్టీలో నూతన ఉత్తేజం నింపినట్లైంది. తొలుత టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు నియోజకవర్గంలో కమిటీల ప్రమాణ స్వీకారాలు చేపట్టారు. అటు తర్వాత ఎటువంటి వివాదాల్లేకుండా దెందులూరు నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో బూత్ (మిగతా 8వ పేజీలో)

అధ్యక్ష పదవి.. ఎందుకో జాప్యం..

టీడీపీ జిల్లా అధ్యక్ష పదవికి ఎవర్ని ఎంపిక చేస్తారన్నది సర్వత్ర ఉత్కంఠ రేపుతోంది. జూలైలో దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికి ఎటూ తేల్చలేదు. మరోవైపు ఐవీఆర్‌ఎస్ సర్వేలను రెండుసార్లు చేసి మధ్యలో వదిలేశారు. దీంతో ఆశావహులు కొంత అసంతృప్తితో రగలిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా అధ్యక్ష పదవికి నాన్చుడి ధోరణిపైన పార్టీలో మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో పాటు ప్రధానంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, దాసరి శ్యామ్‌చంద్రశేషు, పెనుమర్తి రామ్‌కుమార్ దరఖాస్తు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల తెరపైకి కైకలూరు సమన్వయ కర్త వీరమల్లు నరసింహారావు పేరు అధిష్ఠానం పరిశీలించింది. ఇందులో ఎవరికి అధ్యక్ష పదవి కట్టబెడతారన్న ఆసక్తి నెలకొంది. పెట్టుబడుల సదస్సు పూర్తి కావడంతో కీలకమైన పదవులకు ముహూర్తం ఖరారు ఈ వారంలోనే చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.





ముడుపు కట్టే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ నూర్జహాన్ తదితరులు.. ఆలయ ప్రాంగణంలో కట్టిన ముడుపు

ఆదివారపుపేట గంగానమ్మ జాతరకు శ్రీకారం

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి):ఏలూరు ఆదివారపు పేట గంగానమ్మ ఆలయంలో జాతర నిర్వహణకు ముడుపు కట్టే కార్యక్రమా న్ని ఆదివారం ఎమ్మెల్యే బడేటి చంటి నిర్వహించారు. పందిరి రాటా జరిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నగర ప్రజ లంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతో నగరంలో జాతర్లు జరిపేందుకు ముందుకొచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు ఆయన సతీమణి మీనాకుమారి, మేయర్ షేక్ నూర్జహాన్ పెద బాబు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మ న్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్, ఇసుకపల్లి తాతా రావు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

గంగానమ్మ సేవలో ఎంపీ పుట్టా

గంగానమ్మను ఆదివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగానమ్మ తల్లి ఆశీస్సులతో ఏలూరు నగర ప్రజలంతా సుఖ సంతో షాలు, ఆయురారోగ్య ఆనందాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



ఆదివారపుపేట జాతర వద్ద మాట్లాడుతున్న ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్



ముసునూరులో తీతకు వచ్చిన పత్తిపంట

కూలీలు కరువాయె!

» తీతకు వచ్చిన పత్తి నేలరాలుతున్నవైనం

» ఇప్పటికే మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులు

» కనీసం పెట్టుబడులూ దక్కవంటూ ఆవేదన

ముసునూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాన్ ప్రభావంతో పత్తి రైతులు భారీగా నష్టపోయారు. వ్యయప్రయాసలకు ఒర్చి మిగిలిన పంటను ఒబ్బిడి చేశారు. అయితే తీతకు వచ్చిన కాస్తా పంటను దక్కించుకుందామంటే ప్రస్తుతం కూలీల కొరత వేధిస్తోంది. దీంతో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితుల్లో పత్తి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ముసునూరు, చింతలవల్లి, బలివే తదితర గ్రామాల్లో 250 ఎకరాల్లో పత్తి పంట సాగు అయింది. మొంథా తుపాన్ వల్ల కొంతమేర నష్టం వాటిల్లినా, ప్రస్తుతం మిగిలిన పంటతీతకు సిద్ధంగా ఉంది. తుఫాన్ వల్ల రబీ వ్యవసాయం అలస్యమైంది. మొక్కజొన్న విత్తనాలు పెట్టడం, నాటు పొగాకు నాట్లు వేయడంతో పాటు ఇతర వ్యవసాయ పనులు ఒకేసారి ప్రారంభం కావడంతో పత్తి తీతకు కూలీల కొరత ఏర్పడింది. పొలాల్లో తీతకు వచ్చిన పత్తి రాలిపోయి నేలపాలు అవుతుండడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. తుఫాన్ వల్ల ఈ ఏడాది దిగుబడులు తగ్గిన, ఉన్న పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. రబీ వ్యవసాయ పనులు పూర్తయ్యే వరకు కూలీల కొరత తప్పదని, ఈ ఏడాది కనీసం పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.

పత్తి నేలరాలిపోతోంది



నేను రెండెకరాల్లో పత్తి పంట సాగు చేశాను. మొంథా తుపాన్ వల్ల కురిసిన వర్షాలకు కాయ దశలో ఉన్న పంటకు 50శాతం పైగా నష్టం వాటిల్లింది. మిగిలిన పత్తి తీతకు వచ్చిన సమయానికి కూలీల కొరత ఏర్పడింది. దీంతో పత్తి నేలరాలి పోతోంది. ఉన్న పంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఏడాది పెట్టుబడులు రాని పరిస్థితి నెలకొంది.

- తలకొండ మధుసూదనరావు, రైతు, ముసునూరు.

నరసాపురంలో అదృశ్యం..

కేరళలో చిక్కిన బాలుడు

నరసాపురం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న అదృశ్యమైన బాలుడు ఆచూకీ ఆదివారం కేరళలోని ఎర్నాకులం రైల్వేస్టేషన్‌లో పోలీసులు కనుగొన్నారు. నరసాపురం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన పదేళ్ల బాలుడు చదవకుండా సెల్‌ఫోన్‌తో ఆడుకుంటున్నాడని తల్లి మందలించింది. దీనికి అలిగి బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పట్టణంలోని రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ నుంచి కేరళ వెళ్లే రైలు ఎక్కాడు. అయితే ఈవిషయం తెలియని తల్లిదండ్రులు సాయంత్రం అయినా బాలుడు రాకపోవడంతో ఆందోళన చెందారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా బాలుడు రైల్వేస్టేషన్‌కు వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే అన్ని రైల్వేస్టేషన్లను అలర్ట్ చేశారు. ఇదిలా ఉంటే ఎర్నాకులం రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా తిరుగుతున్న బాలుడిని పోలీసులు గుర్తించి ఆరా తీశారు. దీంతో విషయం చెప్పడంతో నరసాపురం పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై జయలక్ష్మి చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. బాలుడిని తీసుకొచ్చేందుకు ఎర్నాకులం బయలుదేరి వెళుతున్నారు.

ఆహార సలహా సంఘాల.. జాడేదీ?





» సమీక్షలు నిర్వహించని అధికారులు

» ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు

» మూడేళ్ల నుంచి కమిటీలకు మంగళం

ఏలూరు రూరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):ఆహార పదార్థాల నాణ్యత, ధరల నియంత్రణలో ప్రజలకు సేవలందించాల్సిన ఆహార సలహా సంఘాలు మచ్చుకైనా కన్పిండం లేదు. దీంతో ఆహార పదార్థాల్లో నాణ్యత లోపించడంతో పాటు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. డివిజన్, మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయిలో సలహా సంఘాల కమిటీలను కలెక్టర్లు లీడ్ చేస్తుంటారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్లు, ప్రజా సంఘాలు కమిటీలో ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి జిల్లా పౌర సరఫరాల శాఖ నిబంధనల మేరకు మండలస్థాయి కమిటీలను నియమిస్తారు.

తూతూ మంత్రంగా సమావేశాలు

ఆహార సలహా సంఘాలు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కొనసాగాయి. అనంతరం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని కొనసాగించింది. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో సలహాల సంఘాల ఊసే లేకుండా పోయింది. మండల స్థాయిలో ఆహార సలహా సంఘాలు కనిపించ కుండా పోయాయి. మూడు నెలలకొకసారి మండల స్థాయి సమీక్షల్లో తీసుకున్న నిర్ణయాలను డివిజన్ స్థాయిలో కమిటీకి తెలపాలి. డివిజన్ సంఘాలు జిల్లా కమిటీలకు నివేదికను పంపించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి కంటి తుడుపుగా సమావేశాలను అధికారులు నిర్వహించేవారు. గత మూడేళ్ల నుంచి ఒక్క సమావేశం జరగలేదు. కూటమి ప్రభుత్వం లోనైనా ఆహార సలహా సంఘాల కమిటీలను ఏర్పాటు చేసి ఆహార భద్రత విషయంలో ప్రజల కు మెరుగైన సేవలందిం చాలని ప్రజలు కోరుతున్నారు.

సలహా సంఘాల విధులు..

కమిటీ సభ్యుల దృష్టికి వచ్చిన ఆహార పదార్థాల శుభ్రత, ధరల నియంత్రణ లేకపోవడం, అధిక ధరలకు విక్రయించడం, కల్తీ వంటి వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఈ నివేదికలు జిల్లా అధికారులకు అందగానే సరైన నిర్ణయం తీసుకుని అమలు చేయడం, ధరలకు అడ్డుకట్ట వేయడం వంటి చర్యలను చేపడతారు. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి



దిగవల్లి తెల్ల పోడుగట్టుపై అక్రమంగా తవ్వేసిన గ్రావెల్

గ్రావెల్‌పై కన్ను!

» దిగవల్లి తెల్ల పోడుగట్టుపై అక్రమ క్వారీయింగ్

(నూజివీడు ఆంధ్రజ్యోతి)

గ్రావెల్ కనబడిందా.. తవ్వేసేయ్.. ఇది నూజివీడు, ఆగిరిపల్లి మండలాలలోని వివిధ గ్రామాల్లో గట్లపై గ్రావెల్ అక్రమ క్వారీదార్ల నిర్వాకం. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో విజయవాడ తదితర ప్రాంతాల్లో వెంచర్లకు గ్రావెల్ డిమాండ్ ఉండడంతో నూజివీడు నియోజకవర్గంలో విస్తారంగా గ్రావెల్ లభ్యమయ్యే గట్లపై గ్రావెల్ అక్రమార్కుల కన్ను పడింది. నూజివీడు మండలం దిగవల్లి తెల్లపోడుగట్టుకు సంబంధించి దాదాపు 15 రోజులుగా అక్రమ క్వారీ నిర్వహిస్తుండడతో సమీప గ్రామ వాసులైన హనుమంతులగూడెంకు చెందిన వారు అడ్డుకోవడంతో గతవారం క్రితం గ్రావెల్ తోలకాలు నిలిచాయి. అయితే తాజాగా శనివారం రాత్రి తిరిగి గ్రావెల్ తవ్వకాలకు అక్రమార్కులు తెరలేపడంతో గ్రామస్తులు వాహనాలను అడ్డుకునేందుకు స్థానిక మీడియాకు సమాచారం ఇచ్చారు. ఇది తెలిసిన అక్రమార్కులు మీడియా ప్రతినిధులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే వాహనాలను అక్కడి నుంచి తరలించడం విశేషం. గ్రామ పంచాయతీకి క్వారీ ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం వచ్చే పరిస్థితి ఉండగా గ్రావెల్ తోలకాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఇటు గ్రామాలు సైతం ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. మరోవైపు నియోజకవర్గంలో ఎటువంటి అక్రమాలు చేసిన కఠినంగా వ్యవహరిస్తానని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అధికార పార్టీ నాయకులను హెచ్చరిస్తున్నా కొందరు అధికార పార్టీ నాయకులు వాటిని పెడచెవిని పెడుతూ గ్రావెల్ మట్టి తోలకాలను యథేచ్ఛగా నిర్వహిస్తుండడం విమర్శలకు తావిస్తోంది.



చింతలపూడి నగర పంచాయతీలోని కుక్కులూరు కాలనీలో కొన్ని రోజుల నుంచి మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. మోటారు చెడిపోవడంతో మరమ్మతుల కోసం తీసుకెళ్లి తిరిగి బిగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే అప్పుడప్పుడు ట్యాంకర్లను పంపుతున్నారని, పూర్తిస్థాయిలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

- చింతలపూడి

నిజాయతీ, నిశ్చితాభిప్రాయాలకు పరీక్ష

సివిల్స్ 2025 నోటిఫికేషన్‌కు సంబంధించి భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. మూడోది, చివరిదైన పర్సనాలిటీ టెస్ట్(వ్యక్తిత్వ పరీక్ష) త్వరలో ప్రారంభం కానుంది. ఒక పోస్టుకు రెండున్నర నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను పర్సనాలిటీ టెస్ట్‌కు యూపీఎస్సీ పిలుస్తుంది. ఈ టెస్ట్‌కు కేటాయించిన మార్కులు 275 కాగా అభ్యర్థి తుది విజయం, సర్వీస్ కేటాయింపులో ఇదే కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో పర్సనాలిటీ టెస్ట్‌కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు కొన్ని సూచనలు.

సివిల్స్ పర్సనాలిటీ టెస్ట్



అభ్యర్థి మానసిక సామర్థ్యాన్ని నిర్ధారించేందుకు ఉద్దేశించినదే ఈ పర్సనాలిటీ టెస్ట్. అభ్యర్థి మేథా గుణాలకు తోడు సమకాలీన సామాజికాంశాలపై తనకున్న అభిరుచి, మానసిక అప్రమత్తత, స్పష్టతతో కూడిన తార్కిక విశ్లేషణ, నాయత్వ లక్షణాలు, నైతిక సమగ్రతను ఇంటర్వ్యూ బోర్డు పరిశీలిస్తుంది. అభ్యర్థి వ్యక్తిత్వమే గీటురాయి. అనుభవజ్ఞులైన సభ్యులతో కూడిన బోర్డు అభ్యర్థిని సమస్త కోణాల్లో సంపూర్ణంగా పరీక్షిస్తుంది. అభ్యర్థి వ్యక్తిగత వివరాలు, తల్లిదండ్రుల నేపథ్యం, విద్యార్హతలు, అలవాట్లు, అభిరుచులు, గతంలో దక్కిన పురస్కారాలు, ఎంపిక చేసుకున్న ఆప్షనల్ సబ్జెక్టు, పనిచేసిన అనుభవం కూడా ఉంటే వృత్తి నేపథ్యం వంటివన్నీ బోర్డు సభ్యులు అడిగే ప్రశ్నల్లో ఉంటాయి. అభ్యర్థులు ఇచ్చే డీటెయిల్డ్ అప్లికేషన్ ఫారం(డీఏఎఫ్) ఆధారంగానే ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థి ఇచ్చిన సమాధానాలనుబట్టి వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేసి మార్కులు నిర్ణయిస్తారు.

ఇలా సన్నద్ధమైతే.....

- డీఏఎఫ్ 1, డీఏఎఫ్ 2లో పేర్కొన్న ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా అభ్యర్థి విశ్లేషించగలగాలి. సొంత వివరాలు, జిల్లా, రాష్ట్రం, చదువు సహా అన్నింటిపై అభ్యర్థికి తనదైన అవగాహనే కాదు, వాటిని బోర్డు సభ్యులకు స్పష్టంగా చెప్పగలగాలి.
- వేషధారణలో జాగ్రత్త అవసరం. ముఖ్యంగా పురుషులు సూట్‌తో కూడిన ఫార్మల్ దుస్తులు ధరిస్తే మంచిది.
- శరీర భాష(బాడీ లాంగ్వేజ్) సానుకూలంగా ఉండేలా జాగ్రత్త వహించాలి. భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవాలి.
- ఇంటర్వ్యూ బోర్డు మెంబర్లందరితో చర్చిస్తున్నట్టుగా ప్రవర్తించాలి. నేరుగా వారి కళ్ళలోకి చూస్తూ సూటిగా సమాధానాలు ఇవ్వాలి.
- జవాబివ్వడానికి ముందు కొన్ని సెకన్లు ఆలోచించి చెప్పాలి. సమాధానంలో వాస్తవికత అంతకుమించి నిజాయతీ ప్రతిబింబించాలి.
- సమాధానం తెలియని పక్షంలో మర్యాదపూర్వకంగా ఇది నాకు తెలియదు అని చెప్పేయాలి.
- వరుసగా సమాధానాలు తెలియకున్నా తత్తరపడవద్దు. ఇచ్చిన సమాధానాల్లో స్పష్టత ఉంటే చాలు, మంచి మార్కులు సాధించవచ్చు. ఈ విషయాన్ని నమ్మండి.
- అన్నింటికీ మించి ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం.

తరచూ అడిచే ప్రశ్నలు

- బోర్డుకు మిమ్మల్ని పరిచయం చేసుకోండి.
- మీరు సివిల్ సర్వీసెస్‌ను ఎందుకు ఎంచుకున్నారు?
- మిమ్మల్ని ప్రభావితం చేసిన వ్యక్తులు, సంఘటనలు ఏవి?
- మీ బలాలు, బలహీనతలు ఏమిటి? మీలో సవరించుకోవాల్సిన లక్షణాలు ఏమిటి?
- ఎంపిక అయ్యాక మీ ప్రాధాన్యాలు ఏమిటి?
- సివిల్ సర్వీసెస్‌లో పెచ్చుమీరిన అవినీతి, అశ్రితపక్షపాతంపై మీ అభిప్రాయం ఏమిటి? వాటిని నిరోధించేందుకు మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?
- వరకట్నం/ పరువు హత్యలు/ పేదరికం/ బాలకార్మిక వ్యవస్థ/ అత్యాచారాలు/ గృహహింస/ నిరుద్యోగం/ పితృస్వామ్య వ్యవస్థ/ కుల వ్యవస్థ వంటి సామాజిక, ఆర్థిక సమస్యలపై మీ అభిప్రాయం ఏమిటి? వాటిని రూపుమాపేందుకు మీరు సూచించే చర్యలు ఏమిటి?

వర్తమాన అంశాలపై అవగాహన

కొన్ని వారాలుగా వార్తా సాధనాల్లో ప్రముఖంగా చర్చిస్తున్న వర్తమాన అంశాలపై సమాచారం సేకరించాలి. వాటిపై స్పష్టమైన అభిప్రాయాలను ఏర్పర్చుకోవడమే కాదు, అదే అడిగితే బోర్డు సభ్యులకు స్పష్టంగా చెప్పగలగాలి. కొన్ని మాదిరి ప్రశ్నలు చూద్దాం.

- సమాఖ్యవాదం - ఆర్థిక సమస్యలు - జీఎస్టీ 2.0
- భారత దేశ శాంతి దౌత్యం - గాజా సంక్షోభం, పశ్చిమాసియా విధానం
- ఇంధన పరివర్తన - గ్రీన్ హైడ్రోజన్ - సోలార్ పవర్
- అంతరిక్ష దౌత్యం - భారత దేశానికి సంబంధించి విస్తరిస్తున్న వ్యవస్థ
- భారత విదేశాంగ విధానం - గ్లోబల్ సౌత్‌లో భారత పాత్ర
- కృత్రిమ మేధస్సు - నియంత్రణ
- వాతావరణ మార్పు, హిమాలయాలు - హిమానీనద తిరోగమనం
- ఆర్థిక సంస్కరణలు - కొత్త ఆదాయపన్ను చట్టం - 2025
- ఎర్రకోటకు సమీపంలో ఉగ్రవాద దాడి, అంతర్గత భద్రతకు ఎదురవుతున్న సవాళ్ళు
- ఢిల్లీ కాలుష్యం - పంట వ్యర్థాల దహన సంక్షోభం
- ట్రంప్ సుంకాలు, భారత్‌పై వాటి ప్రభావం
- గవర్నర్ పాత్ర - కేంద్ర, రాష్ట్ర సంబంధాలు
- ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత పాత్ర.
- ఆపరేషన్ సింధూర్

విశ్లేషించాల్సిన అంశాలు

- వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న పాత్ర, ప్రజాకర్షక పథకాలు, ఉచిత హామీలు, ఏకకాల ఎన్నికలు, అభ్యర్థులకు స్టేట్ ఫండింగ్, ఎన్నికల్లో పెరిగిపోతున్న ధనం, కులం, మతానికి ప్రాధాన్యం, సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పులు, న్యాయవ్యవస్థలో అవసరమైన సంస్కరణలు, పార్లమెంట్ ఇటీవల చేసిన చట్టాలు, విపత్తు నిర్వహణలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర, రిజర్వేషన్లు - రాజకీయ రిజర్వేషన్లు, మహిళలకు రిజర్వేషన్ తదితరాలు
- అంతర్జాతీయ అంశాల్లో చైనా దురహంకారపూరిత వైఖరి, పాక్ దుస్సాహసం, క్వాడ్, ఇండో-పసిఫిక్ వ్యూహం, సార్క్, ప్రాంతీయ కూటములు, ఐరాస, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ వంటి మల్టీ లేటరల్ సంస్థల ప్రాధాన్యం, వివిధ దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలు
- సామాజిక, ఆర్థిక అంశాల పరిధిలో రైతుల సంక్షేమం కోసం అవసరమైన సంస్కరణలు, ఉద్దేశపూర్వక అప్పు ఎగవేతదారులు, ఎక్స్ట్రాడిక్షన్, ఆర్థిక సర్వే, బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణ, బ్యాంకుల విలీనం, జాతీయ విద్యా విధానం - 2020. జాతీయ ఆరోగ్య విధానం
- పర్యావరణ అంశాల కింద గ్లోబల్ వార్మింగ్, క్లయిమేట్ చేంజ్ - కారణాలు, వివిధ రంగాలపై దాని ప్రభావం, గాలి/ నీరు/ నేల కాలుష్యం - పరిష్కార మార్గాలు, బీఎస్ - 6 వాహనాలు.
- తెలుగు రాష్ట్రాల నుంచి హాజరవుతున్న అభ్యర్థులకు స్థానిక అంశాలపై లోతైన అవగాహన ఉండాలి. తెలంగాణ నుంచి హాజరయ్యే అభ్యర్థులు హైదరాబాద్ నగర నేపథ్యం, విశిష్టత, బిర్యాని, హలీం వంటి సంప్రదాయ వంటకాలు, ముత్యాల నగరంగా హైదరాబాద్‌కు ఉన్న పేరు, సంక్షేమ - అభివృద్ధి పథకాలు, సామాజిక ఆర్థిక సమస్యలపై వివరాలు సేకరించాలి.
- ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులు ప్రత్యేకించి విభజనానంతర సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, పెరిగిపోతున్న రెవెన్యూలోటు, తలసరి అప్పు, సంక్షేమ పథకాలు, అమరావతి రాజధాని నిర్మాణం, అభివృద్ధి వికేంద్రీకరణ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, విశాఖకు గూగుల్ డేటా సెంటర్, ప్రజాకర్షక పథకాలు, పొడవైన తీరప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన చర్యలు, రాష్ట్రంలోని దర్శనీయ ప్రదేశాలు, వారసత్వ కట్టడాలపై అవగాహన కలిగి ఉండాలి.



- ఎం.బాలలత
సివిల్స్ మెంటార్

ఏఎఫ్‌క్యాట్



ఎయిర్‌ఫోర్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏఎఫ్ క్యాట్) నోటిఫికేషన్ వెలువడింది. ఈ ప్రకటనతో నియమించుకున్న అభ్యర్థులకు 2027 జనవరి నుంచి కోర్సు ఆరంభమవుతుంది.

- ఏఎఫ్‌క్యాట్ ఎంట్రీ కింద ఫ్లయింగ్ విభాగంలో ఎస్ఎస్‌సి పరిధిలో పురుషులకు 34, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు.
- గ్రౌండ్ డ్యూటీ కింద ఏఈ(ఎల్) పీసీ - పురుషులు 3, మహిళలు 3; ఎస్ఎస్‌సి పరిధిలో పురుషులకు 100, మహిళలకు 9; టెక్నికల్ కింద ఏఈ(ఎం) పురుషులకు 9, మహిళలకు 3; ఎస్ఎస్‌సి పరిధిలో పురుషులకు 38, మహిళలకు 9 కేటాయించారు.
- గ్రౌండ్ డ్యూటీ(నాన్ టెక్నికల్) - వెపన్ సిస్టమ్స్ బ్రాంచ్‌లో పురుషులకు 21, మహిళలకు 5, అడ్మినిస్ట్రేషన్‌లో పురుషులకు 48, మహిళలకు 12; లాగ్స్‌లో పురుషులకు 9, మహిళలకు 2, అకౌంట్స్‌లో పురుషులకు 8, మహిళలకు 2, ఎడ్యుకేషన్‌లో పురుషలకు 2, మహిళలకు 2; మీటీయోరాలజీలో పురుషులకు 1, మహిళలకు 2 ప్రత్యేకించారు.
- ఎన్‌సీసీ కింద ఖాళీలను ప్రటించలేదు. అయితే సీడీఎస్ఈలో పదిశాతం, పీసీకి ఏఎఫ్‌క్యాటల్‌లో పదిశాతం సీట్లను ఎస్ఎస్‌సీ వేకెన్సీలుగా ప్రత్యేకించారు.
- అభ్యర్థులు ఫిజిక్స్, మేథ్స్‌తో ఇంటర్‌కు తోడు సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ/ బీఈ, బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- వయస్సు ఫ్లయింగ్ బ్రాంచ్‌కు 20-24 సంవత్సరాలు ఉండాలి. గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్/ నాన్ టెక్నికల్) బ్రాంచ్‌కు వయస్సు 20-26 సంవత్సరాల మధ్య ఉండాలి.
- దీనికి ఉద్దేశించిన పరీక్ష వచ్చే ఏడాది అంటే 2026 జనవరి 31న జరుగుతుంది. పరీక్షకు ముందు వెరిఫికేషన్ ప్రక్రియ ఉంటుంది. ఏఎఫ్ క్యాట్ పరీక్ష కాలవ్యవధి రెండు గంటల కాగా 100 ప్రశ్నలు ఉంటాయి. గరిష్ఠంగా 300 మార్కుల పరీక్ష. ఆన్‌లైన్‌లో ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలను జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ ఇన్ ఇంగ్లీష్, న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ అండ్ మిలటరీ ఆప్టిట్యూడ్ టెస్ట్ నుంచి అడగుతారు. జవాబుగా కరెక్ట్‌గా గుర్తిస్తే మూడు మార్కులు ఇస్తారు. తప్పయితే ఒక మార్కు కట్ చేస్తారు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ప్రాక్టీసింగ్ టెస్ట్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతిలో ఈ పరీక్ష జరుగుతుంది.
- ఏఎఫ్‌క్యాట్‌లో విజయం సాధించిన అభ్యర్థులను తదుపరి టెస్టులకు ఏఎఫ్ఎస్‌బి సెంటర్లలో ఒకదానికి పిలుస్తారు. డెహ్రాడూన్, మైసూర్, గాంధీనగర్, వారణాసి, గువాహతిలో ఇవి ఉన్నాయి.
- అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 14 లోపు దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు.
- **వెబ్‌సైట్:** https://afcat.edcil.co.in

కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో పోస్టులు

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో స్వయంప్రతిపత్తి సంస్థలైన కేంద్రీయ విద్యాలయ సంఘటన(కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్‌వీఎస్)లో దేశవ్యాప్తంగా 14,967 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

ఖాళీలు 14,967

పోస్టులు: అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పీజీ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ ప్రైమరీ టీచర్స్, పీఆర్‌టీ(సంగీతం), స్పెషల్ ఎడ్యుకేటర్, లైబ్రేరియన్, కేవీఎస్ నాన్ టీచింగ్ స్టాఫ్, ఎన్‌వీఎస్ నాన్ టీచింగ్ స్టాఫ్

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష, అవసరమైతే నైపుణ్య పరీక్షలు/ ఇంటర్వ్యూలు ఆధారంగా.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబర్ 4

వెబ్‌సైట్: https://www.cbse.gov.in/, https://kvsangathan.nic.in/ , https://navodaya.gov.in/

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

కొత్త చిత్రం షురూ



తిరువీర్ హీరోగా ఆది వారం ఓ నూతన చిత్రం ప్రారంభమైంది. మహేందర్ కుడుదుల దర్శకత్వంలో పరుచూరి వేంకటేశ్వర రావు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వివేక్ ఆత్రేయ క్లాప్ ఇచ్చారు. ఫిల్మ్ చాంబర్ సెక్రటరీ దామోదరప్రసాద్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ గౌరవ దర్శకత్వం వహించారు. 'పల్లెటూరి నేపథ్యంలో సాగే అద్భుతమైన ప్రేమకథతో ఈ చిత్రం రూపొందుతోంది. వినోదంతో పాటు కదిలించే భావోద్వేగాలు ఉంటాయి' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జగదీశ్ చీకటి.

ఒకరోజు ముందే విడుదల



రామ్ పోతినేని కథానాయకుడిగా నటించిన 'ఆంధ్రాకింగ్ తాలూకా' చిత్రం విడుదల తేదీ మారింది. ముందు ప్రకటించిన విధంగా ఈ చిత్రం ఈనెల 28న విడుదల కావాల్సి ఉంది. అయితే ఒక రోజు ముందుగా ఈ నెల 27న 'ఆంధ్రాకింగ్ తాలూకా' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆదివారం ప్రకటించింది. ఈ నెల 18న కర్నూలులో భారీ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉపేంద్ర కీలకపాత్ర పోషించిన ఈ చిత్రానికి మహేశ్‌బాబు పి. దర్శకుడు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించారు. సంగీతం: వివేక్, మెర్విన్, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ నుని

త్రీడీలో అఖండ 2: తాండవం



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2: తాండవం' చిత్రం మేకర్స్ సినీ ప్రియులకు ఓ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. డిసెంబరు 5న విడుదలవుతున్న ఈ సినిమాను 3డీ ఫార్మాట్‌లో తీసుకురానున్నట్లు వెల్లడించారు. సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా ఇది తెరకెక్కుతోంది. ఆదివారం చిత్ర బృందం నిర్వహించిన విలేకరుల సమావేశంతో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'నందమూరి బాలకృష్ణ అభిమానులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందివ్వాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రాన్ని త్రీడీలో మీ ముందుకు తెస్తున్నాం. 'భగవద్గీత, రామాయణం, భారతం'.. ఇవి భారతదేశం ఆత్మ. ప్రపంచంలోని మిగతా దేశాల్లో మతం కనిపిస్తుంది. కానీ మన భారత్‌లో మాత్రమే సనాతన ధర్మం కనిపిస్తుంది. ఈ పాయింట్ ఆధారంగానే సినిమాను రూపొందిస్తున్నాం. అన్ని వర్గాల ప్రేక్షకులూ ఇష్టపడేలా ఉంటుందీ చిత్రం. ఈ సినిమాను దేశమంతా చూడాలనుకుంటున్నాను. అందుకే ప్రచారాన్ని ముంబై నుంచి మొదలుపెట్టాం' అని చెప్పారు. 'ఈ చిత్రానికి ఉన్న కథా పరిధిని దృష్టిలో పెట్టుకొని త్రీడీలో తీసుకువస్తున్నాం. విజువల్స్ అదిరిపోనున్నాయి' అని గోపి ఆచంట చెప్పారు. బాలకృష్ణ కూతురు తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. ఆది పినిశెట్టి, సంయుక్త, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



అలా చేస్తున్నది నేను కాదు

- అదితి రావు హైదరి

తన పేరు, ఫొటో ఉపయోగిస్తూ ఓ వ్యక్తి వాట్సాప్‌లో ఫేక్ ఖాతాను వాడుతున్నాడని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని నటి అదితిరావు హైదరి సూచించారు. 'నా దృష్టికి వచ్చిన ఓ ముఖ్యమైన విషయాన్ని మీతో షేర్ చేసి, మీ అందర్నీ అప్రమత్తం చేయాలనుకుంటున్నాను. నా పేరుతో ఓ వ్యక్తి ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు సందేశాలు పంపిస్తున్నాడని తెలిసింది. ఆ పని చేస్తున్నది నేను కాదు. ఫొటోషూట్స్ కోసం నేను వ్యక్తిగత ఫోన్ నెంబరుతో ఎవ్వరినీ సంప్రదించను. నా టీమ్ ద్వారానే నేను ఫొటోగ్రాఫర్స్‌ను సంప్రదిస్తాను. ఎవరైనా నా పేరుతో మీకు ఇలాంటి సందేశాలు పంపితే, వెంటనే మా టీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు తెలియజేయండి' అని విజ్ఞప్తి చేశారు.

నేటి పరిస్థితులకు అద్దం పట్టేలా



రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పాంచ్‌మినార్'. రాశీ సింగ్ హీరోయిన్. ఎంఎస్ఎం రెడ్డి నిర్మించారు. ఈ నెల 21న విడుదలవుతోంది. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'క్రైమ్, అపరాధపరిశోధనాత్మక కథనంతో రూపొందిన చిత్రమిది. అందమైన ప్రేమకథకు మిస్టరీ ఎలిమెంట్స్ జోడించి దర్శకుడు తెరకెక్కించారు. నేటి పరిస్థితులకు అద్దం పట్టేలా ఉంటుంది' అని చెప్పారు. రామ్ మాట్లాడుతూ 'రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథ ఇది. ప్రథమార్థం అంతా వినోదాత్మకంగా, ఉల్లాసంగా నడుస్తుంది. ద్వితీయార్థంలో పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి' అని అన్నారు. కుటుంబంతో కలసి చూసేలా మా సినిమా ఉంటుంది, నా పాత్ర విభిన్నంగా ఉంటుంది' అని రాశీసింగ్ చెప్పారు. మంచి నిర్మాణ విలువలతో తెరకెక్కించాం అని నిర్మాత తెలిపారు.

ప్రేక్షకులను మెప్పించే ప్రేమకథతో వస్తున్నాం



- సాయిలు కంపాటి

'పల్లెటూరి నేపథ్యంలో వస్తున్న పీరియాడిక్ ప్రేమకథా చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. సమకాలీన సమాజంలో చర్చనీయాంశంగా మారిన ఓ ముఖ్యమైన పాయింట్‌ను తీసుకొని ఈ సినిమా చేస్తున్నాం. ప్రేమకథకు సామాజిక అంశాలను కలిపిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అని సాయిలు కంపాటి అన్నారు. ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. అఖిల్, తేజస్విని జంటగా నటించారు. 'రాజు వెడ్స్ రాంబాయి'. వేణు ఊడుగుల, రాహుల్ మోపీదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకుడు. ఈ నెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సాయిలు కంపాటి మీడియాతో మాట్లాడారు.

- వేణు ఊడుగుల, శ్రీకాంత్ అడ్డాల దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేశాను. మనదైన నేటివిటీ కనిపించేలా రాసుకున్న కథ ఇది. వేణు అన్నకు కథ నచ్చి దర్శకుడిగా అవకాశం ఇచ్చారు.
- నా చిన్నతనంలో మా ప్రాంతంలో జరిగిన కొన్ని సంఘటనల స్ఫూర్తితో కథ రాసుకున్నాను. స్నేహం, వైరం ప్రధానాంశాలుగా కుటుంబ నేపథ్యంలో రూపుదిద్దుకుంది. ఈ కథలో ప్రేమికులకు ఏం జరిగిందనేది మాత్రం తెరపైనే చూడాలి. వరంగల్‌లో షూట్ చేశాం. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్.

అందరూ మెచ్చేలా...



మాస్టర్ మహేందర్ ప్రధాన పాత్రలో వైకుంఠ్ బోను తెరకెకిస్తున్న చిత్రం 'వసుదేవ సుతం'. బేబీ చైత్రశ్రీ బాదర్ల, మాస్టర్ యవ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మీ బాదర్ల నిర్మిస్తున్నారు. ఇటీవలె విడుదల చేసిన పోస్టర్లు, టీజర్లు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఏమైపోతుందో' అంటూ సాగే గీతాన్ని గీత రచయిత చంద్రబోస్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'పాట చాలా బాగుంది. అందరూ మెచ్చేలా చిత్రం ఉండబోతోంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. శ్రీహర్ష ఈమని రాసిన ఈ పాటను పవన్‌చ శృతిక సముద్రాల ఆలపించారు. మణిశర్మ సంగీతం అందించారు.

పేరు తెచ్చే పాత్రలు చేస్తున్నా



- కామాక్షి భాస్కర్ల

'విజయ్ సేతుపతి, సుహాస్ లాంటి నటులు హీరోలుగా నటిస్తూనే ఇతర పాత్రల్లోనూ మెప్పిస్తున్నారు. నేను కూడా ఆ తరహాలో ఎందుకు ప్రయత్నించకూడదు అనుకున్నాను. అందుకే కథానాయికగా చేస్తూనే, నటిగా పేరు తెచ్చే సహాయ పాత్రలనూ చేస్తున్నాను' అని కామాక్షి భాస్కర్ల అన్నారు. అల్లరి నరేశ్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించిన చిత్రం '12 ఏ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ కథను అందించడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ నెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కామాక్షి భాస్కర్ల సినిమా విశేషాలను పంచుకున్నారు. ఇప్పటివరకూ తెలుగులో రాని విభిన్న కథ, కథనాలతో ఈ సినిమా రూపొందింది. థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఇందులో నా పాత్ర పేరు ఆరాధన. కథను మలుపు తిప్పే పాత్ర. ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా దర్శకుడు తీర్చిదిద్దారు. ప్రేమవల్ల ఆమె జీవితం ఎలాంటి మలుపు తీసుకుందనేది ఆసక్తికరంగా ఉంటుంది. అలాగే రైల్వే కాలనీలో జరిగిన అనూహ్య సంఘటనలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయనేది ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి.

గ్రామీణ నేపథ్యంలో



పల్లెల్లో ఉండే అనుబంధాలు, ఆప్యాయతల కలబోతగా సాగే చిత్రం 'మా రాముడు అందరివాడు'. సీనియర్ నటుడు సుమన్ ప్రధాన పాత్ర పోషించారు. శ్రీరామ్, స్వాతి జంటగా నటించారు. యద్దనపూడి మైకైల్ దర్శకత్వంలో అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు, వాణిజ్యాంశాలతో నిండిన భారీ యాక్షన్ చిత్రమిది. పల్లె వాతావరణంలో రూపొందిన ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకులను అలరించేవిధంగా ఉంటుంది' అని అన్నారు. మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిదని నిర్మాతలు తెలిపారు.

ద్విభాషా చిత్రంలో జాబిలి



కోర్ట్ చిత్రంలో జాబిలి పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయిక శ్రీదేవి అపల్లా. తమిళ నటుడు ఏగన్, 'మిన్నల్ మురళీ' ఫేమ్ ఫెమినా జార్జ్‌కు జోడీగా ఆమె నటిస్తున్నారు. తెలుగు తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమాను ఇటీవలె ప్రారంభించారు. యువరాజ్ చిన్నసామి దర్శకత్వంలో 'జో' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న విజన్ సినిమాస్ పతాకంపై డాక్టర్ డీ అరుళనందు, మాథ్యుయో అరుళనందు నిర్మిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.

అమ్మా.. గుబ్బల మంగమ్మ


గుబ్బల మంగమ్మ ఆలయం వద్ద భక్తులు

బుట్టాయగూడెం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పశ్చిమ ఏజెన్సీ అడవి బిడ్డల వనదేవత గుబ్బల మంగమ్మను దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అనేక ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనాలకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అమ్మవారి దర్శనాలకు వస్తున్న భక్తుల సంఖ్య క్రమేపి పెరుగుతుంది. మహిమ గల అమ్మకోసం భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. భక్తుల కోసం ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

లారీ ఎక్కిన సూరీడు

తొలిపొద్దు పొడిచింది.. తలుపుతీయవా ప్రభూ అంటూ ఓ సినీ గేయ రచయిత కలం నుంచి జాలువారిన కవితను స్పృశిస్తూ ఎర్రని సూర్యుడు తెల్లటి మంచును చీల్చుకుంటూ వస్తుంటే ఆ సుందర దృశ్యం కన్నుల పండువగా కనిపిస్తుంది. అలాంటి దృశ్యం తాడేపల్లిగూడెంలోని హైవే వద్ద ఎర్రని సూరీడు తెల్లని మంచును చీల్చుకుంటూ వస్తున్నట్టు వున్న ఆ దృశ్యాన్ని ఫొటోలో బంధిస్తుండగా మధ్యలో లోడు లారీపై సూరీడు ఎక్కినట్టు కెమేరాకు చిక్కింది. మరోచోట విద్యుత్ స్తంభంపైకి ఎక్కి విద్యుత్ లైటా అనిపించేట్టుగా కనిపించిన దృశ్యాలు ఇవి.

- తాడేపల్లిగూడెం రూరల్


విద్యుత్ దీపంగా మారిన ఎర్రటి సూరీడు

గోవిందా.. గోవింద..


ద్వారకాతిరుమల ఆలయ ప్రాంగణంలో భక్తులు

ద్వారకాతిరుమల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలో చివరి ఆదివారం కావడంతో చిన్నతిరుమలేశుని దివ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే ఆలయానికి యాత్రికుల రాక ప్రారంభమైంది. దేవస్థానంలోని అన్ని విభాగాలు భక్తులతో కిటకిటలాడాయి. కొండపై పార్కింగ్ ప్రాంతం కార్లు, ద్విచక్ర వాహనాలతో నిండింది. 15 వేల మందికి పైబడి భక్తులు ఆలయానికి వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో రద్దీగా మారింది. శ్రీవారి ఉచిత దర్శనానికి రెండు గంటల పైబడి సమయం పట్టింది. సాయంత్రం నుంచి రద్దీ కాస్త తగ్గుముఖం పట్టింది. ఆర్టీసీ బస్సులు యాత్రికులతో కిక్కిరిశాయి.

ఘనంగా రాష్ట్రస్థాయి యాదవ కార్తీక వనసమారాధన


పల్లా శ్రీనివాసరావును సన్మానిస్తున్న యాదవ్ సంఘం నాయకులు

దెందులూరు, నవంబరు16 (ఆంధ్రజ్యోతి): విద్య, వైద్యం, అన్ని రంగాలతోపాటు వ్యాపార రంగాల్లోనూ యాదవ్‌లు ముందుండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గోపన్నపాలెంలోని పీఈటీ కాలేజీ ఆవరణలో యాదవ సంఘం రాష్ట్రస్థాయి కార్తీక వనసమారాధన జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షుడు ముమ్మడి చింతయ్య యాదవ్, ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విచ్చేసి మాట్లాడారు. యువ సమితి నాయకుడు కాట్రు బాలు, ఏపీ యాదవ్ రాష్ట్ర డైరెక్టర్ పెనుబోయిన మహేష్, శీలం వెంకటేశ్వరావు, కారుమూరి సునీల్, తలకొండ జమలయ్య, మున్న లక్ష్మణ్, రాష్ట్ర సెక్రటరీ కర్రేటితో పాటు వేలాదిమంది పాల్గొన్నారు.

రోగ నిర్ధారణ, చికిత్సలో 'ఏఐ'తో ఆధునిక సేవలు


సదస్సులో ప్రొఫెసర్లు, సీనియర్ సైంటిస్టులు, అధ్యాపకులు

ఏలూరు అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : రోగ నిర్ధారణ, చికిత్స ప్రణాళిక, ఆసుపత్రి నిర్వహణ, తదితర అంశాల్లో కృత్రిమ మేథ(ఏఐ) వైద్యులకు సహాయకరంగా ఉంటుందని పలువురు సీనియర్ సైంటిస్టులు, ప్రొఫెసర్లు అన్నారు. ఏలూరు సీఆర్ఆర్ ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల పాటు 'ఔషద రంగంలో ఏఐ పాత్ర' జాతీయ సదస్సు జరిగింది. సదస్సులో చర్చించిన ముఖ్యవిషయాలు, పరిశోధనలు, తీర్మానాలపై ఆదివారం కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు(నానాజీ), ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రబాబు ఓ ప్రకటనలో వివరించారు. రోగులకు సేవలను ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ మరింత మెరుగుపరుస్తుందన్నారు. సమకాలీన పరిశోధనల్లో ఏఐ వాస్తవ వినియోగాలపై చర్చించామన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఫార్మసీ కళాశాలల నుంచి 700 మంది విద్యార్థులు హాజరయ్యారని, పోస్టర్, ఓరల్ అండ్ క్విజ్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మాకాలేజీ ప్రొఫెసర్ కె.ఈశ్వరకుమార్, ఐఎంఏ చైర్మన్ డాక్టర్ డి.బసవరాజు, ఐసీఎంఆర్ సైంటిస్టు కె.వి.జగదీష్, డాక్టర్ మురళీచందర్, సీఆర్ఆర్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ మాగంటి ప్రసాద్, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీలు మనోజ్‌కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

'రైతుల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం'


వడలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పితాని

ఆచంట/పెనుగొండ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆచంట మండలం ఆచంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పెనుగొండ మండలం వడలి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. రైతుల సమస్యలను తెలుసుకుని నివృత్తి కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ధాన్యం తేమశాతం రైతు సేవా కేంద్రం వద్ద రైస్ మిల్లర్ వద్ద తేడాలు ఉండకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి, అగ్రికల్చర్ ఏవో స్పందన, తహసీల్దార్ జి.అనితకుమారి, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


అటజని కాంచెన్ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి

దర్శకుడు 'రాహుల్ రాయ్'కు అభినందనలు

తణుకు, నవంబరు16(ఆంధ్రజ్యోతి): తణుకు పట్టణానికి చెందిన యువ దర్శకుడు రాహుల్ రాయ్ అడబాల స్వీయ రచనలో దర్శకత్వం వహించిన 'అటజని కాంచెన్' చిత్రం ఘనవిజయం సాధించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం టీడీపీ క్యాంపు కార్యాలయంలో చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. తణుకు ప్రాంతానికి చెందిన అతడు భవిష్యత్‌లో మరిన్ని చిత్రాలు రుపొందించి మంచిపేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాహుల్ ఎమ్మెల్యే ఆరిమిల్లిని అభినందించారు. కార్యక్రమంలో కానూరి రాంబాబు, జహంగీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.


ఏలూరులో 'సంతాన ప్రాప్తిరస్తు' యూనిట్ సందడి


విలేకరులతో మాట్లాడుతున్న హీరో, హీరోయిన్

ఏలూరురూరల్, నవంబరు16 (ఆంధ్రజ్యోతి) : విక్రాంత్, చాందినీ చౌదరి జోడిగా నటించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' సంజీవ్‌రెడ్డి దర్శకత్వం వహించారు. మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై అన్ని థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతుంది. విజయ యాత్రలో విభాగంగా సినిమా యూనిట్ సభ్యులు, ఆదివారం సినిమా ప్రదర్శిస్తున్న ఏలూరు విజయలక్ష్మి వి-మాక్స్ థియేటర్‌లో మార్నింగ్‌షోకు సందడి చేశారు. ఈ సందర్భంగా సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ రివ్యూస్ పాజిటివ్‌గా రావడం సంతోషమనిపించిందని, సినిమాకు వస్తున్న పాజిటివ్ ఫీడ్ బ్యాక్ చూసి ఏడాదిన్నరగా పడిన కష్టం మర్చిపోయామన్నారు. హీరోయిన్ చాందినీచౌదరి మాట్లాడుతూ ఈ సినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు. సినిమా హిట్ చేసిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్సీఈఆర్టీ సిలబస్‌నే రాష్ట్రంలో అమలు చేయాలి

'అపస్' నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

ఏలూరు అర్బన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) :జాతీయ విద్యావిధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినందున ఆ మేరకు రాష్ట్రంలో అన్ని తరగతులకు కేంద్ర (ఎన్సీఈఆర్టీ) సిలబస్‌నే అమలు చేయాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఏలూరులో ఏపీ ఉపాధ్యాయ సంఘం(అపస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేస్తోన్న బోధనేతర కార్యక్రమాలను, యాప్‌లను ఉపసంహరించు కోవాలని కోరారు. అఖిల భారతీయ ఉపా ధ్యాయ సంఘం జాతీయ కార్యదర్శి జి.లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో జాతీయభావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ మాట్లాడుతూ పాఠశాల విద్యలో ప్రస్తుతం జరుగుతోన్న సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ప్రశ్నపత్రాలు ఒకొక్కటి 8 నుంచి 10 పేజీల వరకు ఉన్నాయని, వీటిని పిల్లలు చదివి అర్థంచేసుకోలేని పరిస్థితులు నెలకొన్నందున గతంలో మాదిరిగా ప్రశ్నపత్రాలను రెండు పేజీలకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి విచ్చేసిన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ టెట్ పరీక్షనుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపునివ్వాలని కోరారు. అపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజకుమార్, జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సీహెచ్.సతీష్‌కుమార్, ఆర్.శ్యాంసుందర్, జి.గణపతి, మహిళావిభాగం నాయకులు కల్యాణి, రామమోహన్, తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న చింతలపూడి ఎమ్మెలే రోషన్‌కుమార్

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల విజేత 'విశాఖపట్నం'

లింగపాలెం, నవంబరు16(ఆంధ్రజ్యోతి):స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల విజేత విశాఖపట్నం జట్లు నిలిచాయని స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి కె.జయరాజు తెలిపారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో రెండు రోజులుగా జరుగుతున్న అండర్-19 రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో తూర్పు గోదావరి జిల్లా జట్టుపై విశాఖపట్నం జట్టు గెలిచింది. బాలికల విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపై విశాఖపట్నం జట్టు గెలిచింది. ఈ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమెల్యే సొంగా రోషన్‌కుమార్ ట్రోఫీలు, బహుమతులు అందించి అభినందించారు. నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు,నవంబరు 16(ఆంధ్రజ్యోతి):వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ విజయవాడ డైరెక్టర్ ఆదేశాల మేరకు యూపీఎస్‌సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు బీసీ సంక్షేమాధికారి ఆర్‌వీ నాగరాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులిస్టులు, కుల ,ఆదాయ ధ్రువీకరణపత్రాలు, ఆధార్ జిరాక్సు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈనెల 17 నుంచి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు బీసీ స్టడీ సర్కిల్ వెన్నవల్లివారిపేట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్కూల్, ఏలూరు అడ్రస్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు డిసెంబరు 5న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుంది, అర్హత సాధించిన పదో తేదీ నుంచి గొల్లపూడిలో శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత శిక్షణతో బస, భోజన వసతి ఉంటుందన్నారు. వివరాలకు 86861 80018, 90302 11920 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఇన్విటేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేత నవ్యసాహితి


ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలు

ఏలూరు క్రైం, నవంబరు16 (ఆంధ్రజ్యోతి): ఇన్విటేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతగా నవ్యసాహితి నిలిచింది. లిటిల్‌మాస్టర్స్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో ఏలూరు, ఎన్ఆర్‌పేట సిట్ కంప్యూటర్స్‌లో ఆదివారం లిటిల్ మాస్టర్స్ ఇన్విటేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటులో 40మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో విజయవాడకు చెందిన పెద్ది నవ్యసాహితి ప్రథమ స్థానం, నవదీప్ ద్వితీయ(ఏలూరు), అక్షిత్ తృతీయ(ఏలూరు), అట్టా అక్షయ నాలుగో స్థానం(విజయవాడ), పెద్ది జైతేజ ఐదోస్థానం (విజయవాడ), శౌర్యసాయిసూర్య ఆరో స్థానం(ఏలూరు), శ్రీనివాస్ ఏడోస్థానం(ఏలూరు) సాధించారు. బాలికల అండర్-5 విభాగంలో యోధిన్ ఎనిమిదో స్థానం(ఏలూరు) , అండర్-7లో సాత్విక్(ఏలూరు), అండర్-9లో అద్వయిత్ బహుమతులు సాధించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ రైల్వే చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ పెద్ది సుధీర్, లిటిల్ మాస్టర్స్ చెస్ అకాడమి డైరెక్టర్ డి.లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ హైమా, సీనియర్ క్రీడాకారుడు వైఎస్ సూర్యనారాయణ, చీఫ్ ఆర్బిటర్‌గా కావూరి కృష్ణకుమారి బహుమతులు అందజేశారు.


విగ్రహ ఆవిష్కరణలో మాట్లాడుతున్న మంత్రి జనార్దన్ రెడ్డి

నేటి యువతకు 'ఉయ్యాలవాడ' స్ఫూర్తిదాయకం

ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి

పెనుమంట్ర, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరు డు ఉయ్యాల వాడ నరసింహ రెడ్డి విగ్రహ విష్కరణ నేటి యువతకు స్ఫూర్తి దాయకమని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. పెనుమంట్ర మండలం మార్టేరులో ఆదివారం ఉదయం నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధనలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి వందేళ్ల పూర్వమే బ్రిటీష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఉయ్యాలవాడ అన్నారు. జిల్లా రెడ్డి సేవా సంఘం నాయకులు కేవీవీ సత్యనారాయణరెడ్డి, వెలగల బుల్లిరామిరెడ్డి, కోనాల కోదండచంద్ర శేఖరరెడ్డి, తేతలి రాజారెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్‌రెడ్డి, నల్లిమిల్లి వివేకానందరెడ్డి పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న గన్ని వీరాంజనేయులు, టీడీపీ నాయకులు

రాష్ట్రానికి క్యూకడుతున్న పరిశ్రమలు

జీర్ణించుకోలేకపోతున్న వైఎస్ జగన్ : ఆప్కాబ్ చైర్మన్ గన్ని

గణపవరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో పరిశ్రమల నిర్మాణానికి పారిశ్రామికవేత్తలు క్యూకడుతుంటే వైఎస్ జగన్ జీర్ణించుకోలే కపోతున్నారని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు విమర్శించారు. ఆదివారం గణపవరం మండలం అర్ధవరంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏపీ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖపట్నంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన ఒప్పందం రాష్ట్రానికి ఒక వరం అన్నారు. రాష్ట్రంలోని ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి విధ్వంసం సృష్టించి మరో 35 ఏళ్లపాటు వెనక్కి తీసుకువెళ్లిన ఘనత దక్కిందన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ దృష్టిని కేంద్రీకరించి, పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని కొనియాడారు. రాయసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలకు గైడ్ చేశారన్నారు. సమావేశంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, ఉంగుటూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అద్దేపల్లి వాసురాజు, భీమడోలు, నిడమర్రు మండలాల టీడీపీ అధ్యక్షుడు కరణం పెద్దిరాజు, ముత్యాల స్వామి, గణపవరం సొసైటీ అధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్‌రాజు, కాపారం చిన్న, అడ్డాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


భీమవరం మావుళ్లమ్మ ఆలయంలో పూర్ణాహుతి దృశ్యం.. మంచు పర్వతాలలో సోమేశ్వరుడు.. అలంకరణలో పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి..

ముగిసిన మావుళ్లమ్మ మండల దీక్షలు

భీమవరంటౌన్, నవంబరు16(ఆంధ్రజ్యోతి): మావుళ్లమ్మ అమ్మవారి మండలదీక్షలు ఆదివారం భక్తులు అమ్మవారి నామస్మరణల మధ్య వైభవంగా ముగిసింది. ఆలయ సహాయ కమిషనర్ బుద్దా మహాలక్ష్మినగేష్ పర్యవేక్షణంలో తెల్లవారుజాము ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో అమ్మవారి ఇరు ముడులను ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా విఘ్నేశ్వరపూజ చేసి ఇరుమడులను కట్టారు. అనంతరం మంగళవాయిద్యాలతో గ్రామ ప్రదిక్షణ నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హోమగుండాల్లో చండీహోమం నిర్వహించగా మరో హోమగుండంలో పూజచేసి పూర్ణాహుతిని పూర్తి చేశారు. అనంతరం మాల ధారులు అమ్మవారిని దర్శించుకుని ఇరుముడులను సమర్పించుకున్నారు. హోమగుండంలో ద్రవ్యాలను వేసి దీక్షలను విరమించారు.

మంచు కొండల్లో సోమేశ్వరుడు..

భీమవరంటౌన్ : కార్తీక మాసం సందర్భంగా సోమేశ్వరస్వామిని మంచు కొండల్లో సోమేశ్వరుడును అలంకరణ చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేయించుకున్నారు.

క్షీరా రామంలో యాత్రికుల సందడి

పాలకొల్లుఅర్బన్,నవంబరు16(ఆంధ్రజ్యోతి):కార్తీకమాసం ఆఖరి ఆదివారం సందర్భంగా పంచారామ క్షేత్రం క్షీరారామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పంచారామ క్షేత్రాల పేరుతో వచ్చే యాత్రికులతో ఆలయం కిటకిటలాడింది. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం సమీపంలోని రేపాక వారి సత్రంలో దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు 8,500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. పలు రాష్ట్రాల నుంచి పంచారామ క్షేత్రాల పేరుతో సుమారు 20 వేల మంది వరకు స్వామిని దర్శించుకున్నట్టు ఆలయవర్గాల సమాచారం. కార్యక్రమాల్లో పాలకవర్గ చైర్మన్ మీసాల రాము, ట్రస్టీలు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, సూపరింటెంటెంట్ వాసు, దేవదాయశాఖ ఈవోలు, సిబ్బంది, వలంటీర్లు సేవలందించారు.

- స్వామివారికి 15వ తేదీన అభిషేకం టికెట్ల అమ్మకం ద్వారా 82,407, లడ్డూ విక్రయాల ద్వారా రూ.1110, మొత్తం రూ.83,517 ఆదాయం వచ్చినట్టు ఈవో తెలిపారు.

పోతునూరు సొసైటీలో అక్రమాలు

మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రధాన అనుచరుడు నాగేంద్ర వరప్రసాద్ అరెస్ట్


పోలీసుల అదుపులో ఉన్న నాగేంద్రవరప్రసాద్

ఏలూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రధాన అనుచరుడు, పోతునూరు భోగేశ్వరస్వామి సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు దూళిపాళ నాగేంద్ర వరప్రసాద్ (బజ్జీ)ను దెందులూరు పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ సొసైటీలో భారీగా నిధుల స్వాహా వెలుగుచూసింది. 2022లో ఈ సొసైటీలో రూ.కోటి 54 లక్షలు అక్రమాలు వెలుగుచూశాయి. దీనిపై 51వ విచారణను సహకారశాఖ అధికారులు చేపట్టారు. అప్పటి కలెక్టర్ ప్రసన్నవెంకటేశ్ చర్యలకు ఆదేశించారు. ఆడిట్‌లోను పలు సంచలనాలు బయటపడ్డాయి. ఇప్పటికే సొసైటీ పరిధిలో డిపాజిట్‌దారులకు సకాలంలో మొత్తాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై డివిజన్ కో-ఆపరేటివ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదుతో పలు క్రిమినల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన దెందులూరు పోలీసులు ఆదివారం రాత్రి బజ్జీని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుతో మిగిలిన అక్రమాలు జరిగిన సొసైటీల్లోనూ త్వరలోనే వేగవంతంగా చర్యలుంటాయన్న సంకేతాలు ఇచ్చినట్టయింది. సహకార వారోత్సవాలు జరుగుతున్న తరుణంలో కీలకమైన సొసైటీ అక్రమాలపై అధికారులు, పోలీస్ యంత్రాంగం చర్యలు ఉపక్రమించడం చర్చనీయాంశంగా మారింది.

దిగిరాని కూరగాయలు

- మహారాష్ట్ర నుంచి నాసిరకం ఉల్లి
- క్వింటా రూ.1,300 నుంచి 1,800 మధ్యనే.

కొద్దిగా తగ్గిన వంకాయ ధర



తాడేపల్లిగూడెం మార్కెట్లో కూరగాయలు

తాడేపల్లిగూడెం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : మార్కెట్లో కూరగాయల ధరల దిగిరానంటున్నాయి. గత మూడు వారాలుగా కూరగాయలు ధరలు భగ్గుమంటున్నాయి. కార్తీక మాసంతో పాటు, వాతావరణంలో వచ్చిన మార్పుతో దిగుబడి తగ్గడం వంటి కారణాలతో కూరగాయల ధరలు తగ్గడం లేదు. వంకాయ, కంద ధర మాత్రమే కొద్దిగా తగ్గింది. మిగిలిన కూరగాయల ధరలు తగ్గడం లేదు. బీరకాలు, బెండకాయలు, దొండకాయలు కిలో రూ.80కు విక్రయిస్తున్నారు. చిక్కుడు రూ.120, కాకరకాయ రూ.60, టమాటా లు రూ.50, క్యాప్సికం 120, వంకాయలు రూ.100, కంద రూ.60 పచ్చిమర్చి రూ.50, బీట్‌రూట్ రూ.80, క్యారెట్ రూ.80, మునగకా డలు రెండు రూ.25, అరటికాయలు రెండు రూ.20 చొప్పున విక్రయించారు.

మహారాష్ట్ర నుంచి 210 టన్నుల ఉల్లి..

తాడేపల్లిగూడెంలోని ఆదివారం మార్కెట్‌కు మహారాష్ట్ర నుంచి 7 లారీలో సుమారు 210 టన్నుల ఉల్లి వచ్చింది. ఈ ఉల్లిని హోల్‌సేల్‌గా క్వింటా రూ.1300 నుంచి 1800 మధ్య విక్రయించారు. నాసిరకంగా ఉండడంతోపాటు నాణ్యత తక్కువగా ఉండడంతో ధర అంతగా రాలేదని వ్యాపారులు చెబుతున్నారు. మంచి నాణ్యత ఉన్న మహరాష్ట్ర ఉల్లికి క్వింటా రూ.1800 నుంచి రూ.2300 వరకు గత వారం కొనుగోలు చేసినట్టు వ్యాపారులు చెబుతున్నారు. ఇక కడప, కర్నూలు నుంచి ఉల్లి రావడం పూర్తిగా ఆగిపోయింది. ఇక రిటైల్‌గా నాణ్యమైన ఉల్లి రూ.100కు 5కిలోలు, మధ్యస్థ రకం ఉల్లి రూ.100కు 5కిలోలు, నాసిరకం ఉల్లి 100కు 6కిలోల వంతున విక్రయించారు.

నిలకడగా చికెన్ ధరలు



చికెన్ ధరలు స్థిరంగా ఉన్నాయి. కార్తీక మాసంలో చికెన్ వినియోగం తక్కువగా ఉంటుంది. ఇదే అదునుగా చికెన్ సరఫరా చేసే కార్పొరేట్ సంస్థలు సరఫరా తగ్గించాయి. ఈమేరకు గత మూడు వారాలుగా చికెన్ ధర స్థిరంగా ఉన్నాయి. కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.220, విత్‌స్కిన్ చికెన్ రూ.200కు విక్రయిస్తున్నారు.

క్రైం సమాచారం

హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్య

నూజివీడు టౌన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నూజివీడులో జరిగింది. నూజివీడులోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం పట్వారిగూడెంకు చెందిన చందన్ కుమార్ (19) తాను చదువుతున్న కళాశాల హాస్టల్లో శనివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం వచ్చిన సిబ్బంది చందన్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్, సీఐ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. కాగా విద్యార్థి ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని సమాచారం.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ఏలూరు క్రైం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి):ఒక గుర్తు తెలియని వ్యక్తి ఐరన్ షాపు ముందు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు ఏలూరు టూటౌన్ పోలీసులకు సమాచారం అందింది. ఏలూరు టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 55 ఏళ్ల వయస్సు ఉంటుంది. ఏ కారణము చేత మృతి చెందాడో తెలియలేదు. అనారోగ్య కారణమా లేదా మరే ఇతర కారణమో? తెలియరాలేదు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు సీఐ 94407 96606కు సమాచారం ఇవ్వాలన్నారు.

వెంకటాపురంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి

చింతలపూడి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): వెంకటాపురంలో గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌కు మాజీ సర్పంచ్ ఆది సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి చుట్టూ పది కిలోమీటర్ల దూరంలో ఎక్కడా బ్యాంకులు లేవని, ఎప్పటి నుంచో బ్యాంకు పెట్టాలని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. ఆయనతో పాటు యూనియన్ బ్యాంకు ఆర్ఎంకు ఫోన్ మాట్లాడి వివరించారు. గ్రామంలోని ప్రజల సంతకాలు సేకరించి ఉన్నతాధికారులకు పంపుతున్నట్టు తెలిపారు.

ఉత్సాహంగా చెస్ పోటీలు

జంగారెడ్డిగూడెం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కోచ్ అయిన పర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించగా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన పొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు తెలిపారు. గ్రంథాలయ కమిటీ సభ్యులు ఇనుముల వెంకట తాతారావు, గుళ్ళపూడి కామరాజు, దోసూరి సుబ్బారావు, లైబ్రేరియన్ దుర్గారావు, సిజె.రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి ధన్వంతరి జయంత్యుత్సవాలు

ఏలూరుకార్పొరేషన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): వపరుపేట స్టేషన్ రోడ్డులోని ధన్వంతరి వైద్య భగవానుడి ఆలయం వద్ద ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు జయంత్యుత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ కోరాడ రెడ్డి, బూరాడ పూర్ణ చంద్రరావు, అర్చకులు రాళ్లబండి ఆదినారాయణ శర్మలు తెలిపారు. సోమవారం సామూహిక ధన్వంతరి వ్రతం, 18న ధన్వంతరి హోమం, 19న ఉత్సవమూర్తికి అభిషేకాలు, 20న అమావాస్య సందర్భంగా సామూహిక అభిషేకాలు, అర్చనలు ఉంటాయన్నారు. ఆదివారం భక్తులు ఆలయంలో స్వామికి సామూహిక అభిషేకాలు, అర్చనలు జరిపారు. ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి అర్చకుల నుంచి రక్షా బంధనాలు కట్టించు కుని వనమూలికల తీర్థాన్ని స్వీకరించారు.



ఏకగ్రీవంగా ఎన్నికైన యూటీఎఫ్ మండల కమిటీ

యూటీఎఫ్ పెదవేగి మండల కమిటీ ఎన్నిక

పెదవేగి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) పెదవేగి మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి రవికుమార్, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీని ప్రకటించారు.మండల గౌరవాధ్యక్షుడిగా ఆడమిల్లి నాగార్జున,తేరా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పోలిరెడ్డి వెంకట రమణ, కోశాధికారిగా మేకా లక్ష్మీనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రుద్రాక్షి రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలకంగా వ్యవహరించే యూటీఎఫ్ ఇకపై అంతే ప్రాధాన్యతతో పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతికి యూటీఎఫ్ కట్టుబడి ఉందన్నారు. జిల్లా కార్యదర్శి అంజనాదేవి, ఆడిట్ కన్వీనర్ బంటు మోహన్‌రావు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై గోతులు వెంటనే పూడ్చాలి



ప్రమాద బాధితులతో మాట్లాడుతున్న పద్మశ్రీ

ఏలూరుసిటీ, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు మండలం నారాయణ పురం పర్యటనలో భాగంగా ఆదివారం ఏలూరు నుంచి నారాయణ పురం వెళుతుండగా దారిలో దెందులూరు జాతీయ రహదారిపై చోటు చేసుకున్న దురదృష్ట సంఘటనను గుర్తించి జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. అక్కడ రహదారి పరిస్థితి సరిగా లేకపోవడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాదవశాత్తూ జారిపడ్డారు. సమాచారం అందుకున్న జడ్పీ చైర్ పర్సన్ తన కాన్వాయ్‌ను ఆపి ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఆ రహదారిపై ఏర్పడ్డ గుంతలు, రోడ్డు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచే నేరుగా జాతీయ రహదారి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గోతుల మయంగా మారిన ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

సీతారామ స్వామికి రథం బహూకరణ



దేవరగోపవరంలో సీతారాముల స్వామికి రథం బహూకరిస్తున్న దాతలు

నిడమర్రు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మ రాజు కొనియాడారు. నిడమర్రు మండలం దేవరగోపవరం గ్రామంలో ఉన్న సీతా రామాలయంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నెలపోలు వెంకట సుబ్బారావు అల్లుడు కూనంశెట్టి రెడ్డమ్మ దంపతులు (ఎన్నారై) సహకారంతో స్వామి వారి రథోత్సవం నిమిత్తం టేకు కలపతో తయారు చేసిన రథాన్ని స్వామికి సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. జనసేన పార్టీ నాయకులు చింతలపాటి బాసి రాజు, సొసైటీ చైర్మన్లు గోలి పుండరీకాక్షుడు, కందులపాటి సత్యనారాయణ, నిమ్మల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

జీలకర్రగూడెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

కామవరపుకోట, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):జీలకర్రగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ఆర్.ఆర్.రంగరాజు, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రీజనల్ చైర్‌పర్సన్ ఆర్.ఆర్.రత్నకుమారి అత్తామామల జ్ఞాపకార్థం అల్లంచర్ల- కొత్తగూడెం అడ్డరోడ్డు వద్ద ఉన్న రేణుక ఎల్లమ్మగుడి వద్ద రూ.3.50 లక్షలతో నిర్మించిన మంచినీటి ట్యాంకును ఆదివారం ప్రారంభించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పాపారావు నాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను విస్తృత పర్చడమే క్లబ్ లక్ష్యమన్నారు. అనంతరం మధ్యాహ్నభోజన కార్మికులు, శానిటరీ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎర్రంరాజు, మోహన్‌రావు, బాహుబలేంద్రుని బాల వర్ధిరాజు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు సిబ్బందిపై దౌర్జన్యం.. ఏడుగురిపై కేసు

కామవరపుకోట, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):కామవరపుకోట - టి.నరసాపురం మండలాల సరిహద్దులోని రాజుపోతేపల్లి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎ.జగ్గవరం సొసైటీ పెట్రోలు బంకులో సిబ్బందిపై ఏడుగురు వ్యక్తులు దౌర్జన్యం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు. సొసైటీ చైర్మన్ బొంతు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశామని తడికలపూడి ఎస్ఐ చెన్నారావు తెలిపారు. శుక్రవారం రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు స్థానిక పెట్రోల్ బంక్‌లో కల్తీకి జరిగిందంటూ ఆరోపిస్తూ గలాటా సృష్టించారని, బంకు వద్దే పెట్రోలును చల్లి నిప్పు పెట్టడానికి ప్రయత్నించారని, బంకు సిబ్బంది అప్రమత్తతతో వారిని ఆపడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు. బంకు చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

టీడీపీలో సంస్థాగత.. జోష్

(5వ పేజీ తరువాయి)

గ్రామ,మండల పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఏలూరులో ఎమ్మెల్యే బడేటి చంటి నాయకత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఇటీవలే ఈ పండుగ చేపట్టారు. నగర టీడీపీ, అనుబంధ సంఘాల కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు.

పోలవరం, చింతలపూడిల్లో కొంత ఇబ్బందికరం..

జిల్లాలో పోలవరం, చింతలపూడిల్లో పార్టీ కేడర్‌లో కొంత లుకలుకలున్నట్టు సమాచారం.ఇంకా గ్రామ, మండల, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారాలు ఇక్కడేమి జరగలేదు. పోలవరం నియోజకవర్గంలో టీడీపీ, బీజెపీ శ్రేణులకు తగిన ప్రాధాన్యత లభించట్లేదన్న వాదన ఉంది. దీంతో బూత్, మండల కమిటీ ప్రకటన ఆలస్యం అవుతున్నట్టు సమాచారం. చింతలపూడి లోను ఇదే పరిస్థితి ఉన్నట్టు చెబుతున్నారు. కైకలూరులో ఫైవ్‌మెన్ కమిటీ ఇటీవల గ్రామ, మండల కమిటీలను పూర్తి చేసింది. మండల స్థాయిలోని కమిటీలను త్వరలో అధిష్ఠానం ప్రకటించే అవకాశాలున్నాయి. నూజివీడులో మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో కమిటీ లను ఆమోదించారు. ఇక్కడ ఈ వారంలో ప్రమాణ స్వీకారాలను చేసే అవకాశం ఉంది. మరోవైపు నామినేటెడ్ పదవులను అప్పగింత చివర దశకు చేరింది. అక్కడక్కడ కొన్నిచోట్ల ఇంకా ఈ పదవులు కేటాయింపు ప్రక్రియ ఈ వారం చివర్లో పూర్తి చేసే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ నామినేటెడ్ పోస్టుల్లో వివిధ డైరెక్టర్ల పదవుల భర్తీని అధిష్ఠానం ఇటీవల చేపట్టింది.

శ్రీనివాసపురం రోడ్డుకు మోక్షం

నిర్మాణ పనులు వేగవంతం
డిసెంబరు మొదటి వారం నాటికి పూర్తి

జంగారెడ్డిగూడెం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం నుంచి శ్రీనివాసపురం వెళ్లే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏళ్ల తరబడి గోతుల రోడ్డుతో ఇబ్బందులు పడిన ప్రజల కష్టాలు తీరిపోయాయి. పట్టణంలోని లక్ష్మీనారాయణ థియేటర్ నుంచి బైపాస్ రోడ్డు వరకు సుమారు 1100 మీటర్ల బీటీ రోడ్డును మున్సిపల్ సాధారణ నిధులు రూ.70 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.70 లక్షలతో కలిపి మొత్తం రూ.కోటి 40 లక్షలతో శరవేగంగా నిర్మిస్తున్నారు.టెండర్ ప్రక్రియ పూర్తయినా వర్షాలు, తుపాను కారణంగా కాంట్రాక్టర్ పనులను ప్రారంభించలేదు. అక్టోబరు 8న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శంకుస్థాపన చేయగా 27 నుంచి రోడ్డు పనుల్లో వేగం పెంచారు. పబ్లిక్ హెల్త్ జిల్లా ఈఈ ఫణి భూషణరావు, డీఈ సుధాకర్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. కొద్ది రోజులు రోడ్డును నీళ్లతో క్యూరింగ్ చేసిన తరువాత పదిహేను, ఇరవై రోజుల్లో తారు వేసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తారు. రూ.25 లక్షలతో మిగిలిన రెండు వందల పది మీటర్ల రోడ్డు వేస్తామని, ప్రస్తుతం నిర్మాణంలో 1100 మీటర్ల బీటీ రోడ్డుకు అదనంగా బైపాస్ వరకు మరో 210 మీటర్ల మేర రోడ్డు నిర్మించాల్సి ఉందని మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణ తెలిపారు. అందుకు రూ.25 లక్షలు కౌన్సిల్ మంజూరు చేయాల్సి ఉందన్నారు. మెయిన్ రోడ్డుతో పాటు మిగిలిన రోడ్డును కూడా పూర్తి చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా క్వాలిటీతో నిర్మిస్తున్నామని నవంబరు నెలాఖరు లేదా డిసెంబరు మొదటి వారం నాటికి గానీ రోడ్డు నిర్మాణం వంద శాతం పూర్తవుతుందన్నారు.



జరుగుతున్న రోడ్డు పనులు.. గతంలో రోడ్డు దుస్థితి







ద్వారకాతిరుమలలో చిత్రలేఖన పోటీలు.. లింగపాలెంలో పుస్తక ప్రదర్శన.. పెదవేగిలో చిత్రపటాలకు పూలమాల వేస్తున్న సర్పంచ్ శ్రీరామ్మూర్తి

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మూడవ రోజుకు గ్రంథాలయ వారోత్సవాలు
పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన

పెదపాడు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పెదపాడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్వచ్ఛ భారత్ ఆవశ్యకతపై వ్యాస రచన పోటీలను 6వ, 7వ తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించారు. వ్యాస రచన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొనగా విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి జాన్‌బాబు పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో దేవస్థానం, జడ్పీ పాఠశాల, సెయింట్ జేవియర్, శ్రీనివాసా స్కూల్, శశి, డిపాల్, న్యూకీర్తి తదితర పాఠశాలలకు చెందిన 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు దాత రామాయణం కేశవాచారి బహుమతులు అందజేసినట్టు గ్రంథాలయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఉపాధ్యాయులు కాంతారావు, ఏసురత్నం, నాగరాజు, జ్యోతి పాల్గొన్నారు.

● లింగపాలెం:జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం, లింగపాలెం గ్రంథాలయాల్లో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయాధికారులు సి.హెచ్. వెంకటరమణ, లతీఫ్ మాట్లాడుతూ పుస్తకం మంచి స్నేహితుడితో సమానమన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు.

● పెదవేగి: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపడానికి గ్రంథాలయాలు దోహదపడ్డాయని పెదవేగి సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో ఆదివారం ప్రముఖులు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరు నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.గ్రంథపాలకుడు చిట్టూరి గంగాధరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్: ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు కమ్మ శివరామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు పాల్గొని సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను విధి విధానాలను వివరించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటి సందీప్‌కుమార్, బి.రమేష్, ఎండీ అస్లామ్ పాషా, కె.నాగ రోజామణి, బీవీఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ఏలూరు క్రైం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలను ఆదివారం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్ర వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. వాహనాలకు సరైన ధృవపత్రాలు లేకపోవడంతో ఇ-చలానా విధించారు.

● లింగపాలెం: అక్రమ రవాణా, నేరాల నియంత్రణ లక్ష్యంగానే వాహనాల తనిఖీ చేస్తున్నట్టు ధర్మాజీగూడెం ఎస్ఐ కె.వెంకన్న తెలిపారు. మండల కేంద్రమైన లింగపాలెంలో ఆదివారం వాహన తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశాలను నిరోధించేందుకు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీ చేస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను, అక్రమ రవాణాను గుర్తించి వాటిని అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎస్ఐలు రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పోలవరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో కార్తీక మాసం సందర్భంగా పలు చోట్ల కార్తీక వన సమారాధనలు ఘనంగా జరిగాయి. కచేరి వద్ద వినోద్ మామిడి తోటలో 1992-93 సంవత్సరంలో పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివిన విద్యార్థులంతా కార్తీక వన సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఉసిరి వనంలో పూజలు నిర్వహించి అనంతరం పూర్వవిద్యార్థుల పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బాపనమ్మ ఆలయ సమీపంలో దండు సత్యనారాయణరాజు మామిడి తోటలో మాలల వనసమారాధన నిర్వహించారు.యడ్ల వినోద్, ఎ.ఎం.సత్యనారాయణ, వస్కా శ్రీను, పీఎస్ఆర్ ప్రకాశ్, జె.ఆదిశేషు, టేకు సత్యనారాయణ, పట్టాభి, గంటా రామకోటేశ్వరరావు, చక్రవర్తి, వేణు, బూరెడ్డి శ్రీను, పాదం కృష్ణ, చోడిశెట్టి కాశీ, బాపిరాజు, గుబ్బా శేషు, శోభన్ బాబు, బొరుసు రాంబాబు, ఎం.సూర్యనారాయణ, ఆదిశ్రీ,నిర్మల, సుజాత, కల్యాణి, లలిత, శైలజ, అరుణ, సూర్యకుమారి పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న పుట్టా, చింతమనేని

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

పెదపాడు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తెలిపారు. పెదపాడు మండలం వట్లూరులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎంపీ పుట్టా, ఎమ్మెల్యే చింతమనేని చేతుల మీదుగా ఆదివారం జరిగింది. ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమైన విగ్రహాలను తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. ప్రజల ప్రాణ రక్షణ, భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపడతామన్నారు. రాజకీయాల్లో బీసీలకు అత్యంత ప్రాధాన్యం కల్పించి సామాజిక,రాజకీయ రంగాల్లో రాణించేలా అండగా నిలిచిన ఎన్టీఆర్ మనకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఎవరికి అసౌకర్యం కలగకుండా ఈ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. గత వైసీపీ పాలనలో రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా టీడీపీ నాయకుల ఇళ్ల ముందు వీధుల్లో సైతం ఇష్టాను సారం వైఎస్సార్ విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఏ పార్టీకి చెందిన విగ్రహం అయిన తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. కూటమి శ్రేణులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న నాయకులు

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఉపాధి కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పవరుపేటలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ సెక్రటేరియట్ సమావేశానికి తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బలరాం మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారందరినీ ఆదుకోవాలని అన్నారు. సీపీఎం నాయకులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, ఆర్.లింగరాజు, ఎం.నాగమణి, జి.రాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనలు







వనసమారాధన ప్రారంభిస్తున్న చింతమనేని, తపన చౌదరి..రోషన్ కుమార్‌కు సన్మానం.. కుక్కునూరులో దేవాంగులు

పెదవేగి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన కుటుంబాలు అన్ని సమాజిక వర్గాల్లోనూ ఉన్నారని, వారి సంక్షేమానికి చేసేకృషిలో అందరి భాగస్వామ్యం ఉండాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం జానంపేట సమీపంలోని విజయ గార్డెన్స్‌లో ఆదివారం కమ్మ సేవా సమితి కార్తీక వనసమారాధన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్.. తపనా చౌదరితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, వన సమారాధనను ప్రారంభించారు. చిన్నారుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో

జంగారెడ్డిగూడెం: కార్తీకమాసం చివరి ఆదివారం కావడంతో జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో కార్తీక వన సమారాధనలు ఘనంగా జరిగాయి. అప్‌లాండ్ క్షత్రియ సేవాసమితి, గౌడ సంఘం, విశ్వ బ్రాహ్మణ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధనలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గురుమూర్తి, రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు కొనకళ్ళ బుల్లయ్య,అఖిల భారత గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శ్యామ్ చంద్రశేషు, తెలంగాణ ఐజి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీ మార్గని భరత్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషు బాబు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రోషన్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

దేవాంగుల సంఘం ఆధ్వర్యంలో..

కుక్కునూరు: కుక్కునూరులోని మామిడితోటలో ఆదివారం దేవాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. 17 మండలాల కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు. దాదాపు 600 మంది పాల్గొన్నారు. ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, రాములు, కొమ్మన వీర్రాజు, కొమ్మన మోహన రావు, అక్కిరాజు, బొమ్మన శంకర్, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాపు సంఘం పరిధిలో

ద్వారకాతిరుమల: వనసమారాధనలు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతి రూపాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ద్వారకాతిరుమలలో కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన అందరికీ భోజనాలను వడ్డించారు. కాపుసంఘ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు



పెదవేగి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): రాట్నాలకుంటలో కొలువైన రాట్నాలమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు పావులూరి వీరవెంకట రామసత్యనారాయణ శర్మ, రుద్రపాక మోహన దుర్గా శేషగిరిరావు, పావులూరి పూర్ణయ్యశర్మ, చావలి సాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాఠశాల ప్రహరీ పునర్నిర్మించాలి

జీలుగుమిల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): 365వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా బర్రింకలపాడులోని ఏపీ గిరిజన గురుకుల బాలుర కళాశాల, పాఠశాలల ప్రహరీ తొలగించారు. రోడ్డు నిర్మాణ విస్తరణ కోసం ఎకరం నర పాఠశాల స్థలం వదులుకోవాల్సి వచ్చింది. మరో వైపు అటవీ భూములు ఉండటంతో రోడ్డు ఎలైన్‌మెంట్‌లో పాఠశాల స్థలం కలుపుకున్నారు. దీంతో ఆ ప్రదేశంలో ఉన్న ప్రహరీ ధ్వంసమైంది. ఆ ప్రహరీ మళ్లీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సమీపంలో అడవులు ఉండటంతో రాత్రి వేళ పాఠశాలలోకి విషసర్పాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. గతంలో సీతాకాలంలో ఇదే పాఠశాల సమీపంలో చిరుత పులి సంచరించిన ఆనవాళ్లు కూడా కన్పించాయనే ఆరోపణలు ఉన్నాయి. ఐటీడీఏ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని గిరిజన సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.



జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ప్రహరీ తొలగించిన ప్రదేశం

అభయాంజనేయుడికి పూజలు

పెదపాడు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి):ఏపీ ఈపీడీసీఎల్ చైర్మన్ పుల్లారెడ్డి పెదపాడు మండలం అప్పనవీడులో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన చైర్మన్ పుల్లారెడ్డికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో పి.తారకేశ్వరరావు పాల్గొన్నారు.



స్వాములకు భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం

అన్నదానం దైవ సేవతో సమానం

పెదపాడు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప, భవానీ మాలధారణ చేసిన స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని ఎలక్ట్రికల్ ఏడీ ఎల్‌వీ శ్రీనివాసరావు తెలిపారు. పెదపాడులో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు జరుగుతున్న భిక్ష కార్యక్రమంలో ఏడీ శ్రీనివాసరావు ఆదివారం భిక్ష అందజేశారు. గత 41 రోజులుగా పెదపాడు, పరిసర గ్రామాల్లోని మాలధారణ చేసిన స్వాములకు చేపట్టిన అన్నదానం సోమవారంతో ముగుస్తుందని నిర్వాహకుడు శ్రీనివాసరావు తెలిపారు. జీవన సంధ్య, నాగ సమీర వసుధ, సాయి తారక రామ్ పాల్గొన్నారు.

ఇరుముడులకు చింతమనేని

దెందులూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కఠోర దీక్షతో అయ్యప్పమాల ధరించి శబరిమల వెళ్లడం ఎంతో మంచిదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం పోతునూరులోని శివాలయంలో మాజీ బ్యాంక్ అధ్యక్షుడు కొత్త సాంబశివరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. శబరిమల వెళ్తున్న అయ్యప్పస్వాముల ఇరుముడుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పోతునూరులోని లబ్ధిదారుడు దేవినేని సత్యనారాయణ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం అందజేశారు. టీడీపీ గ్రామాధ్యక్షుడు సున్న లక్ష్మణ్, బ్యాంక్ అధ్యక్షుడు బోడేటి మోహన్‌బాబు, లంక అప్పారావు, గండి రాజా, దోక్కు వెంకటేశ్వరరావు, బాయి రాంప్రసాద్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రంగారావు సేవలు ఆదర్శనీయం

ఏలూరుకార్పొరేషన్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రజాపోరాటాలతో సీపీఎం నాయకులు దివంగత తాన రంగారావు కృషి ఆదర్శనీయమని సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవి కుమార్ అన్నారు. ఆదివారం చోడిదిబ్బ గ్రంథాలయం వద్ద తాన రంగారావు స్థూపం వద్ద తృతీయ వర్ధంతిని నిర్వహించారు. రంగారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు జె.గోపి, స్థానికులు అల్లం వెంకటేశ్వరరావు, బలుపు రెడ్డిశేఖర్, బొత్స సింహాచలం, కె.సత్యనారాయణ, టి.కృష్ణ, పడమి చెన్నారావు, పొత్తల రాము, పైడి శంకర్, తప్ప శ్రీను పాల్గొన్నారు.



చెన్నకేశవుడికి లక్ష తులసి పూజ

ఏలూరురూరల్, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా ద్వారకాతిరుమల దత్త క్షేత్రమైన శనివారపుపేటలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం లక్షతులసీ పూజ ఘనంగా నిర్వహించారు. అర్చకుడు హైగ్రీవాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులు సహస్రనామాలు పఠిస్తూ లక్ష తులసీ పూజలు నిర్వహించారు.

ఉప్పలపాడులో కార్తీక దీపోత్సవం..

కామవరపుకోట, నవంబరు16(ఆంధ్రజ్యోతి): ఉప్పలపాడు గ్రామంలోని అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరాలయం వద్ద కార్తీక మాసం నేపథ్యంలో ఆదివారం లక్ష పత్రిపూజ, స్వామికి అభిషేకాలు, అర్చనలు, బిల్వార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇలపర్తి శివరామయ్యప్రసాద్, పలువురు పండితులు భక్తులతో పూజలు చేయించారు.

నలుగురు జూదరుల అరెస్టు

టి.నరసాపురం, నవంబరు16(ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. అప్పలరాజుగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.9200 నగదు, 52 పేక ముక్కలు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

నేడు కొర్లకుంటలో కోటి దీపోత్సవం

ముసునూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొర్లకుంటలోని పట్టాభి సీతారామాలయంలో కార్తీక సోమవారం కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి కోటి దీపోత్సవం ప్రారంభమవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలను వెలిగించాలని, అన్ని ఏర్పాట్లు చేసినట్టు కమిటీ సభ్యులు తెలిపారు.



వైభవంగా లక్ష బిల్వార్చన

కలిదిండి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కోరుకొల్లు సోమేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అర్చకులు స్వామికి లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. శివమాలధారులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈవో శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విద్యుత్ స్తంభాలపై కాల్వ దాటుతున్న చిన్నారులు

కాలు జారితే కాల్వలోకే..

గొల్లగూడెంలో అంగన్‌వాడీ చిన్నారుల పాట్లు

ముదినేపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు శివారు గొల్లగూడెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద చిన్నారులకు రహదారి సౌకర్యం కొరవడింది. ఈ కేంద్రానికి వెళ్లాలంటే సిబ్బంది, పిల్లలు నిత్యం అక్కడి పంట కాల్వ దాటి వెళ్లాల్సిందే. కాల్వకు తూములు ఏర్పాటు చేసి దారి సౌకర్యం కల్పించకపోవటంతో చిన్నారులు కాల్వపై పెట్టిన విద్యుత్ స్తంభాలపైనే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తున్నది. కాలు జారితే కాల్వలో పడిపోవటమే. దీంతో పిల్లలు వచ్చే సమయానికి అంగన్‌వాడీ కార్యకర్త గానీ, ఆయా కానీ సిద్ధంగా ఉండి వారిని సురక్షితంగా కాల్వను దాటిస్తున్నారు. సాయంత్రం ఇళ్లకు వెళ్లే సమయంలోనూ ఇదే పరిస్థితి. ఐసీడీఎస్ అధికారులు ఇక్కడకు తరచూ వస్తుంటారు. అయితే ఈ దారిని పట్టించుకోకపోవటం గమనార్హం.

కాలం చెల్లిన మందుల గుట్టలు..



ముదినేపల్లి పోల్ రాజ్ డ్రైన్ సమీపంలో కాలం తీరిన మందు బిళ్లలు, ప్యాకెట్లు

ముదినేపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పామర్రు - నరసాపురం జాతీయ రహదారి వెంబడి ముదినేపల్లి పోల్ రాజ్ మేజర్ డ్రెయిన్ సమీపంలో కాలం తీరిన మందులు, ఇతర బయో వ్యర్థాలు ఆదివారం గుట్టలుగా దర్శనమిచ్చాయి. మెడికల్ షాపుల్లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన వివిధ రకాల ట్యాబెట్లు, సిరప్‌లు, సిరంజిలు, డైపర్లు, యాంటి బయోటిక్ క్యాప్సిల్స్ తదితర కాలం చెల్లిన మందులను చినపాలపర్రు పంచాయతీ ఏరియాల్లో రోడ్డు వెంబడి గుట్టలుగా వేశారు. ఆ ప్రదేశానికి రాగానే దుర్వాసన వస్తోంది. పైగా ఇది పర్యావరణానికి కూడా హాని కలుగజేస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మందులను ఎక్కడి నుంచి తెచ్చి ఎవరు పడవేశారో తెలియదు. వాటిని తొలగించక ముందు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఈ కాలం తీరిన మందుల వివరాలను పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

పోతునూరు సొసైటీలో అక్రమాలు

మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రధాన అనుచరుడు

నాగేంద్ర వరప్రసాద్ అరెస్ట్



పోలీసుల అదుపులో ఉన్న నాగేంద్రవరప్రసాద్

ఏలూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రధాన అనుచరుడు, పోతునూరు భోగేశ్వర స్వామి సహకార సొసైటీ మాజీ అధ్యక్షుడు దూళిపాళ నాగేంద్ర వరప్రసాద్ (బజ్జీ)ను దెందులూరు పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ సొసైటీలో భారీగా నిధుల స్వాహా వెలుగుచూసింది. 2022లో ఈ సొసైటీలో రూ.కోటి 54 లక్షలు అక్రమాలు వెలుగుచూశాయి. దీనిపై 51వ విచారణను సహకారశాఖ అధికారులు చేపట్టారు. అప్పటి కలెక్టర్ ప్రసన్నవెంకటేశ్ చర్యలకు ఆదేశించారు. ఆడిట్‌లోను పలు సంచలనాలు బయటపడ్డాయి. ఇప్పటికే సొసైటీ పరిధిలో డిపాజిట్‌దారులకు సకాలంలో మొత్తాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై డివిజన్ కో-ఆపరేటివ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదుతో పలు క్రిమినల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన దెందులూరు పోలీసులు ఆదివారం రాత్రి బజ్జీని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుతో మిగిలిన అక్రమాలు జరిగిన సొసైటీల్లోనూ త్వరలోనే వేగవంతంగా చర్యలుంటాయన్న సంకేతాలు ఇచ్చినట్టయింది. సహకార వారోత్సవాలు జరుగుతున్న తరుణంలో కీలకమైన సొసైటీ అక్రమాలపై అధికారులు, పోలీస్ యంత్రాంగం చర్యలు ఉపక్రమించడం చర్చనీయాంశంగా మారింది.



వృద్ధులకు భోజనం పెడుతున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల దాతృత్వం

ముసునూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ముసునూరు జడ్పీ పాఠశాలలో 2004-05 సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థులు ప్రతి నెలా మూడో ఆదివారం నూజివీడు మండలం తుక్కులూరులోని వృద్ధాశ్రమంలో సూమారు 100 మంది వృద్ధులకు భోజనాన్ని అందజేస్తున్నారు. పూర్వ విద్యార్థులు తొర్లపాటి శ్రీనివాసరావు, మద్దాల అంబ్రోస్, వస్నెకూటి బాబు, చెన్నూరి నాగరాజు, పల్లిపాము నవీన్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఆహార పదార్థాలను అప్పటి ప్రధానోపాధ్యాయురాలు దీవెనమ్మ వృద్ధులకు స్వయంగా వడ్డించారు. తాను విద్య నేర్పిన విద్యార్థులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని దీవెనమ్మ అన్నారు. ఆరు నెలలుగా ఈ భోజన వితరణ చేస్తున్నామని, దీనిని ఇలాగే కొనసాగిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా 'గ్రంధాల'

చాట్రాయి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చాట్రాయి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా గ్రంధాల నాగ మన్మథరావు (బూరుగుగూడెం), ప్రధాన కార్యదర్శిగా కోడూరి పురుషోత్తమరావు (జనార్ధనవరం) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మండలంలోని పోలవరం గ్రామంలో ఆదివారం జరిగిన మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్తీక వనసమారాధనలో ఎన్నిక నిర్వహించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	246
చికెన్ స్కిన్‌లెస్	256

నెక్ కోడి గుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.475



పోలవరంలో రోడ్డు పక్కనే ఉన్న ప్రమాదకరమైన నేలబావి

ఆదమరిస్తే నూతిలోకే..

» రహదారి పక్కనే ప్రమాదకరంగా నేలబావి
» పట్టించుకోని అధికారులు

చాట్రాయి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): విస్సన్నపేట-వెలగలపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి(వీవీ రోడ్డు)లో పోలవరం గ్రామ పరిధిలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి వద్ద రోడ్డు పక్కనే ఉన్న నేల బావి ప్రమాదకరంగా ఉంది. రహదారి అంచున, టర్నింగ్‌లో ఈ నేలబావి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువుకు దగ్గరలో ఉండటం వలన ఈ నేలబావిలో ఎప్పుడూ నిండుగా నీరు ఉంటుంది. ఈ నేల బావి వద్ద రాత్రి సమయాల్లో ఏదైనా వాహనం ఎదురు వచ్చి పక్కకు తప్పుకుంటే అంతే సంగతులు బావిలో పడిపోయే ప్రమాదం ఉంది. సూర్యాపేట-రాజమహేంద్రవరం మధ్య నిర్మాణం జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేకి ఈ రహదారిపై నుంచి భారీ డంపర్లతో మెటల్ రవాణా చేస్తున్నారు. డంపర్ల చోదకులు రోడ్డు దిగకుండా అతివేగంగా నడుపుతున్నారు. బావి చుట్టూ చెట్లు పెరిగి ఉండటంతో కొత్త వారికి ఇక్కడ బావి ఉన్న విషయం తెలియదు. డంపర్లు ఎదురుగా వస్తే తప్పుకునే అవకాశం కూడా ఇవ్వటం లేదని ద్విచక్ర, చిన్న కార్లు చోదకులు వాపోతున్నారు. పైగా ఇది సింగల్ రోడ్డు కావటంతో పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. ఈ నేలబావిని పూడ్చించాలని 20 ఏళ్ళ నుంచి అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవటం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నేలబావిని పూడ్చించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆందోళన చెందుతున్నాం



రోడ్డు అంచున, రహదారి మలుపులో ఉన్న ప్రమాదకరమైన నేల బావి దగ్గర ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని నిత్యం ఆందోళన చెందుతున్నాం. ప్రమాదకరమైన బావి పూడ్చాలని ఎన్నో ఏళ్ళ నుండి విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకర బావిని పూడ్చాలి.

- మొలుగుమాటి బాబూరావు, పోలవరం, చాట్రాయి మండలం.



కైకలూరు వనసమారాధనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామినేని



నూజివీడు కమ్మ వనసమారాధనలో మాట్లాడుతున్న వక్తలు



గురజ వనసమారాధనలో జయమంగళ, నాయకుల పూజలు

వన సమారాధనల సందడి

కార్తీకమాసం ఆఖరి ఆదివారం కావడంతో వన సమారాధనలు భారీగా జరిగాయి. ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఆటపాటలతో చిన్నా, పెద్దా ఉత్సాహంగా గడిపారు. పలు సామాజిక వర్గాల ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కమ్మ వర్గీయులు రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలి: కామినేని

కైకలూరు(ముదినేపల్లి), నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కమ్మ వర్గీయులు సమాజసేవా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో కూడా పాలుపంచుకోవాలని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామి నేని శ్రీనివాస్ కోరారు. ఆదివారం కైకలూరు సీఎన్నార్ గార్డెన్లో నియోజకవర్గ కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తున్నందున పారిశ్రామిక రంగంలో కూడా కమ్మ సంఘీయులు తమవంతు పాత్రను పోషించాల్సిన అవసరముందన్నారు. ఇతర వర్గాలకు చెందిన విద్యార్థులు, పేదలకు చేయుతనందించాలని కోరారు. కలిదిండి, కైకలూరు ఏఎంసీల మాజీ చైర్మన్‌లు వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, చింతపల్లి రాజరాజేశ్వరి, టీడీపీ నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, చదలవాడ శేషగిరిరావు, కొండ్రెడ్డి సత్యనారాయణ, బొప్పన సుందరరామయ్య తదితరులు పాల్గొన్నారు.

●కైకలూరులో వైఎస్సార్ నగర్ కరకట్ట కాలనీలోని శివనాగేంద్రస్వామి ఆలయం వద్ద ఆదివారం కార్తీక వనసమారాధన జరిగింది. భక్తులు ఉసిరి చెట్టుకు, గోవుకు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఈ కార్యక్రమాన్ని సమష్టిగా నిర్వహించారు.

అమ్మ లాంటి కమ్మ అనిపించుకోడానికి కారణమదే : తపనా

నూజివీడు టౌన్: అమ్మలాంటి కమ్మ అనిపించుకోవడానికి కారణం సమాజంలో వివిధ రంగాల్లో నిలబడిన కమ్మ సామాజిక వర్గ పూర్వీకులే కారణమని బీజేపీ నాయకుడు తపనా చౌదరి, తెలుగు యువత నాయకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి అన్నారు. నూజివీడులో కమ్మ సామాజిక వర్గ వన మహోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం నుంచి నేటి వరకు వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ వారు సమాజంలో వెనుకబడిన వారిని ముందుకు నడిపేందుకు విద్యాలయాలు, వసతి గృహాలను స్థాపించి సేవలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



భాస్కరరావుపేటలో వెలమ సంఘం వనసమారాధన



కైకలూరు రజక సంఘ వనసమారాధనలో పాల్గొన్న కమ్మిలి

రజకులు విద్యలో రాణించాలి : కమ్మిలి

రజక వర్గీయులు విద్యారంగంలో రాణించాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు అన్నారు. ఆదివారం కైకలూరులో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన రజక విద్యార్థులకు మెడల్స్, మెమెంటోలు అందజేశారు. కైకలూరు సర్పంచ్ కేవీఎస్‌ఎం నాయుడు, లావేటి వీరశివాజీ, అన్నం రాంబాబు, రజక సంక్షేమ సంఘ నాయకులు వడ్లమన్నాటి వెంకటేశ్వరరావు, పి. సత్యనారాయణ, వి. ధర్మారావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెలమ వర్గీయులు విద్యావంతులు కావాలి

కలిదిండి: వెలమ వర్గీయులంతా విద్యావంతులు కావాలని వెలమ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అక్కల వెంకటాచలం, కార్యదర్శి పోకల ప్రసాద్ అన్నారు. ఆదివారం భాస్కరరావుపేట పోలేరమ్మ ఆలయం వద్ద నియోజకవర్గ వెలమ సంక్షేమ సంఘం వనసమారాధన నిర్వహించారు. డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావు, ఎత్తిపోతల కమిటీ చైర్మన్ వేగిరెడ్డి చిన్నారావు, టీడీపీ సీనియర్ నాయకుడు దున్న భోగేశ్వరరావు, సంఘ నాయకులు దుగ్గిరాల రంగారావు, చంద్రశేఖర్, పి. శ్రీనివాసరావు, పి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు(ముదినేపల్లి): కైకలూరు వెలమపేట కోదండ రామాలయం వద్ద వనసమారాధన ఘనంగా జరిగింది. వెలమ సంక్షేమ సంఘం నాయకులు నర్సిపల్లి అప్పారావు, తానా వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో గోపూజలు, కార్తీక దామోదర వ్రతం, పావనీ మురళీకృష్ణ ప్రవచనాలతో పాటు కూచిపూడి, భరతనాట్య కళామండలి ఆధ్వర్యంలో చిన్నారులు నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో విజేతలైన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

వనసమారాధనలతో ఆధ్యాత్మికత పెంపు : జయమంగళ

ముదినేపల్లి: కార్తీక వన సమారాధనలు ప్రజల్లో ఆధ్యాత్మిక, భక్తిభావాలను పెంపొందిస్తాయని శాసనమండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ అన్నారు. గురజ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, మాజీ సర్పంచ్ కామినేని వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన నాయకులు వీరిశెట్టి కొండలరావు, బొంగు రవికుమార్, పోసిన పాండురంగారావు, ఏఎన్ బాబు, పోకల దేవేంద్ర గోపాలకృష్ణ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకుడు ఐలూరి రామకృష్ణ కార్తీక పూజలు నిర్వహించారు.



శ్రీశ్యామలాంబ ఆలయంలో జ్యోతిర్లింగార్చన చేస్తున్న భక్తులు

జ్యోతిర్లింగార్చన

కైకలూరు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా కైకలూరు శ్రీశ్యామలాంబ ఆలయంలో జ్యోతిర్లింగార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కొలువైన శ్రీపార్వతీసమేత శ్రీరామలింగేశ్వర, రామేశ్వర, కనకలింగేశ్వరస్వామివార్లకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. వికాసతరంగిణి సభ్యురాలు చిట్టి హేమలత ఆధ్వర్యంలో ఈ జ్యోతిర్లింగ పూజలు నిర్వహించగా ఆలయాధికారి వీఎస్‌కె శేఖర్ ఏర్పాట్లు చేశారు.

టీడీపీలో సంస్థాగత జోష్

(5వ పేజీ తరువాయి)

గ్రామ,మండల పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఏలూరులో ఎమ్మెల్యే బడేటి చంటి నాయకత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఇటీవలే ఈ పండుగ చేపట్టారు. నగర టీడీపీ, అనుబంధ సంఘాల కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు.

పోలవరం, చింతలపూడిల్లో కొంత ఇబ్బందికరం..

జిల్లాలో పోలవరం, చింతలపూడిల్లో పార్టీ కేడర్‌లో కొంత లుకలుకలున్నట్లు సమాచారం. ఇంకా గ్రామ, మండల, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారాలు ఇక్కడేమి జరగలేదు. పోలవరం నియోజకవర్గంలో టీడీపీ, బీజేపీ శ్రేణులకు తగిన ప్రాధాన్యత లభించట్లేదన్న వాదన ఉంది. దీంతో బూత్, మండల కమిటీ ప్రకటన ఆలస్యం అవుతున్నట్టు సమాచారం. చింతలపూడి లోను ఇదే పరిస్థితి ఉన్నట్టు చెబుతున్నారు. కైకలూరులో ఫైవ్‌మెన్ కమిటీ ఇటీవల గ్రామ, మండల కమిటీలను పూర్తి చేసింది. మండల స్థాయిలోని కమిటీలను త్వరలో అధిష్ఠానం ప్రకటించే అవకాశాలున్నాయి. నూజివీడులో మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో కమిటీలను ఆమోదించారు. ఇక్కడ ఈ వారంలో ప్రమాణ స్వీకారాలను చేసే అవకాశం ఉంది.

మరోవైపు నామినేటెడ్ పదవులను అప్పగింత చివర దశకు చేరింది. అక్కడక్కడ కొన్నిచోట్ల ఇంకా ఈ పదవులు కేటాయింపు ప్రక్రియ ఈ వారం చివర్లో పూర్తి చేసే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ నామినేటెడ్ పోస్టుల్లో వివిధ డైరక్టర్ల పదవుల భర్తీని అధిష్ఠానం ఇటీవల చేపట్టింది.

స్వదేశీ వస్తువులనే వాడదాం : బీజేపీ

నూజివీడు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థికాభివృద్ధితో పాటు స్వయం సమృద్ధి చెందాలంటే స్వదేశీ వస్తువులను వినియోగించాలని బీజేపీ నాయకులు కోరారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా 'ప్రతి ఇంటా స్వదేశీ' నినాదంతో బీజేపీ నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం నూజివీడు పట్టణం బాపునగర్ శక్తి కేంద్రం పరిధిలో 144వ బూత్‌లో ప్రచారం చేశారు. ముందుగా బాపునగర్ ప్రధాన కూడలిలో గాంధీ, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు జిల్లా ఉపాధ్యక్షుడు బోసు అప్పారావు, పట్టణ పార్టీ ఇన్‌చార్జ్ దొడ్డా నాగరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వదేశీ వస్తువులనే వినియోగిస్తామని ఆయా కుటుంబ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. పార్టీ నాయకులు ఎం. రాజశేఖర్, కొండయ్య సత్రం చైర్మన్ ప్రసాద్, కంచర్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జగదీష్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ రఫీ, మహిళా మోర్చా కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్య

నూజివీడు టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఒక విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నూజివీడులో జరిగింది. నూజివీడుకు చెందిన ఓ ప్రైవేటు కళాశాలలో కామర్స్ డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం పట్వారిగూడెంకు చెందిన చందన్ కుమార్ (19) తాను చదువుతున్న కళాశాల హాస్టల్లో శనివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం వచ్చిన సిబ్బంది చందన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్, సీఐ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. విద్యార్థి ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని సమాచారం.

మనస్తాపంతో యువతి ఆత్మహత్య

కైకలూరు(ముదినేపల్లి), నవంబరు 16(ఆంధ్రజ్యోతి): మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసిన యువతి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కైకలూరు రూరల్ పోలీసుల కథనం ప్రకారం భుజబలపట్నం గ్రామానికి చెందిన పవిత్ర(23) చదువు పూర్తి కావడంతో తల్లితోనే ఇంటి వద్దే ఉంటోంది. ఏదైనా ఉద్యోగం చేసుకోవచ్చు కదా అని ఆమె సోదరి పదేపదే అంటుండడంతో మనస్థాపానికి గురైన పవిత్ర ఈ నెల 4న ఎలుకల మందు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా వెంటనే ఆమెను కుటుంబీకులు గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె ఆదివారం మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రూరల్ ఎస్సై రాంబాబు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్‌ను ఢీకొన్న కారు..

ముదినేపల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి-భీమవరం ప్రధాన రహదారిలో శ్రీహరిపురం వద్ద ఆదివారం రోడ్డుపక్కన ఉన్న వ్యానును ప్రమాదవశాత్తు కారు ఢీకొంది. గుడివాడ వైపు నుంచి వస్తున్న కారు శ్రీహరిపురం వంతెనపై నుంచి దిగుతుండగా అదుపు తప్పి వ్యానును ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న ఒక వృద్ధుడికి గాయాలు కాగా, అతనిని స్థానికులు గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేకాట శిబిరాలపై దాడులు

ఆగిరిపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులగూడెం సమీపం లోని మామిడి తోటలో పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ. 3,500 నగదు తో పాటు 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకున్నట్టు ఆగిరిపల్లి ఎస్ఐ కె. శుభశేఖర్ తెలిపారు. ఈదర మామిడి తోటల్లో పేకాడుతున్న ఐదుగురుని అరెస్టు చేసి రూ. 9,500 నగదుతో పాటు ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకు న్నట్టు ఎస్ఐ తెలిపారు.

కలిదిండి: చింతలమూరులో ఆదివారం పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు జూదరులను అరెస్టు చేశామని హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. రూ.7,500ల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.



కైకలూరు గ్రంథాలయంలో కవులకు సన్మానం





ముదినేపల్లి, ఆగిరిపల్లి గ్రంథాలయాల్లో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు

విద్యార్థులకు పలు పోటీలు

ముసునూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గోపవరం శాఖా గ్రంథాలయంలో మూడో రోజు ఆదివారం విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాల్లో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొప్పుల బాబూరావు, పాముల సుబ్బారావు మాట్లాడు తూ పుస్తక పఠనంతో విజ్ఞానం, తద్వారా సంస్కారం అలవడతాయన్నారు. ప్రతి విద్యార్థి ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మం వైపు నిలబడాలని కోరారు. గ్రంథాలయ అధికారి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

ముదినేపల్లి: ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్ర లేఖనం, మ్యూజికల్ చైర్స్ లెమన్ అండ్ స్పూన్, పరుగు పోటీలను నిర్వహించారు. ఎంపీటీసీ జంపాన కోటేశ్వరరావు, గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపాల్ కొత్తూరు వెంకట సుబ్బారావు, హైస్కూలు హెచ్‌ఎం వై.విజయకుమార్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు వనాబత్తిన విజయ్ కుమార్ పాల్గొని గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆగిరిపల్లి: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక బ్రాంచి గ్రంథాలయంలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఈజీఎస్‌వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం ..

చాట్రాయి: చనుబండ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. చిన్నంపేట సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్రలేఖనం ఒక కళ అని, ప్రతిభావంతులను అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథ్ సేవలను గుర్తు చేసుకున్నారు. లైబ్రేరియన్ శ్రీకాంత్, చిన్నంపేట హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

కైకలూరు(ముదినేపల్లి): కైకలూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ మిత్రులు, కవులు చింతపల్లి వెంకట నారాయణ, దండే బెనర్జీని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, రుద్రపాక రత్నాకరావు సన్మానం చేశారు. గ్రంథాలయాధికారి కె. శ్రీనివాస్, పి. రాధాకృష్ణ, రసూల్, పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.